జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 108 | హైదరాబాద్, జులై 02 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఖమ్మంలో.. రాజకీయ వేడి'..

## సభా వేదిక నుంచే ఎన్నికల సమర శంఖం పూరించనున్న రాహుల్..



ఖమ్మం: ఖమ్మంలో ఆదివారం జరిగే తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అయన అనుచరగణం చేరిక, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు రెండిటికి కలిపి సంయుక్తంగా నిర్వహిస్తున్న సభ కావడంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గతంలో ఎన్నడూ ఎవరూ నిర్వహించనంత భారీగా ఈ సభను నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఖమ్మం సభా వేదిక నుంచే రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికల కోసం సమర శంఖం పూరించనున్నారనే ప్రచారం సాగుతోంది. అందుకే సభకు జనసమీకరణ, ఇతర ఏర్పాట్లపై ఖమ్మంలో సన్నాహక సమావేశం నిర్వహించింది. అయితే ఖమ్మం కాంగ్రెస్ సభకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి రెండు కళ్ళు .. తమ మూడో కన్ను శ్రీనివాస రెడ్డి అని రేవంత్ అన్నారు. శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని, అలానే శ్రీనివాస్‌రెడ్డి తలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీని పాతాళానికి తొక్కుతారన్నారు. సభ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టీసీ బస్సులను ఇచ్చినా ఇవ్వకున్నా సొంత వాహనాల్లో సభకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మరోవైపు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై మంత్రి హరీష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు పొంగులేటిని ఆర్థిక ఉగ్రవాదిగా పోల్చిన భట్టి విక్రమార్కకు నేడు ఎలా ముద్దయ్యాడని ప్రశ్నించారాయన. శకుని పాత్ర పోషించిన వాళ్లంతా వెళ్లిపోవడం మంచిదే అయ్యిందన్నారు. ఖమ్మంలో గత ఎన్నికల్లో ఒకటి గెలిచి తొమ్మిది ఓడిపోయాం..ఇప్పుడు 9 గెలిచి, ఒకటి ఓడిపోతామని జోస్యం చెప్పారు హరీష్‌రావు. కాగా, ఖమ్మం సభా వేదిక నుంచి ఎన్నికల హామీలను రాహుల్ గాంధీ ప్రస్తావిస్తారని తెలుస్తోంది. అందుకే సభకు జన సమీకరణపై నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు భేటీ అయ్యి, సభ ఏర్పాట్లపై చర్చించారు. మొత్తంగా షెడ్యూల్‌కి ముందే ఎన్నికలకు రెడీ అవుతోంది కాంగ్రెస్. ఖమ్మం సభ ద్వారా ఎన్నికల కౌంట్ డౌన్ మొదలు పెట్టనుంది.



## డాక్టర్లందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు: మోడీ

న్యూఢిల్లీ : డాక్టర్ల దినోత్సవం (జూలై 1వ తేదీ) సందర్భంగా ప్రధాని మోడీ తన ట్వీట్‌లో డాక్టర్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్వీట్‌లో 'డాక్టర్స్ డే సందర్భంగా మొత్తం వైద్యుల సంఘానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు. మహమ్మారి సమయంలో వైద్యులు ధైర్యానికి, నిస్వార్థతకు, స్థితిస్థాపకతకు ఉదాహరణగా నిలిచారు. వారి అంకిత బావం వైద్యం కంటే మించినది. ఇది సమాజానికి ఆశ, బలాన్ని ఇస్తుంది' అని పేర్కొన్నారు. కాగా, ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు అయిన డాక్టర్ బిధాన్ చంద్రరారు జయంతి సందర్భంగా డాక్టర్ల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం ..


## 25మంది సజీవదహనం

## టైర్ పేలి డివైడర్‌ను డీకొన్న బస్సు

## ఒక్కసారిగా చెలరేగిన మంటలు

## 8మందికి గాయాలు

## రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సంతాపం



ముంబయి : మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సుకు నిప్పంటుకోవడంతో 25మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారిలో ముగ్గురు చిన్నారులు కూడా వున్నారు. మరో ఎనిమిది మంది గాయాలతో బయటపడ్డారు. బుల్దానా జిల్లాలోని పింపాల్‌కుటా గ్రామం వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1.26గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. టైర్ పేలిపోవడంతో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని, డివైడర్‌ని ఢ కొనడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని బుల్దానా ఎస్‌పి సునీల్ కదాస్నే తెలిపారు. ఆ సమయంలో బస్సులో 33మంది ప్రయాణికులు వున్నారు. విదర్భ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు నాగ్‌పూర్ నుండి పూనేకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగిపోయింది. గాయపడిన వారి పరిస్థితి నిలకడగా వున్నట్లు తెలుస్తోంది. బస్సులో మంటలు వ్యాపించగానే కిటికీ అద్దాలు పగలగొట్టి ఏడుగురు బయటకు దూకేశారని పోలీసులు తెలిపారు. (మిగతా 5లో..)

# సోనియాగాంధీ నివాసంలో పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ సమావేశం



న్యూఢిల్లీ: కేంద్ర పౌర స్మృతిపై పార్లమెంటరీ స్థాయీ సంఘం జూలై 3న సమావేశం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ శనివారం సమావేశమవుతోంది. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నివాసమైన 10 జనపథ్‌లో సమావేశం కానున్నారు. యూసీసీపై చర్చలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జూలై 3న సమావేశానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్సెస్, లా అండ్ జస్టిస్) పిలుపునిచ్చింది. యూసీసీపై సంబంధిత భాగస్వాములందరితోనూ స్టాండింగ్ కమిటీ చర్చించనుంది. బీజేపీ రాజ్యసభ ఎంపీ సుశీల్ మోదీ సారథ్యంలోని కమిటీ ఇందులోని 31 మంది ఎంపీలు, సభ్యులను తమతమ అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా కోరింది. యూసీసీపై ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చ లేవదీశారు. రెండు వేర్వేరు చట్టాలతో దేశం ఎలా మనుగడ సాధించగలుగుతుందని ఆయన ప్రశ్నించారు. భారత రాజ్యాంగం సమానహక్కుల గురించి చెబుతుందని, సుప్రీంకోర్టు సైతం యూసీసీ అమలు చేయాలని చెబుతోందని, అయితే ఈ వ్యక్తులు (విపక్షాలు) మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారంటూ మోదీ విమర్శించారు. ప్రధానమంత్రి ప్రకటనతో యూసీసీ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ప్రధాని యూసీసీ అంశాన్ని లేవనెత్తిట్టు విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ప్రధాన సమస్యలైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మణిపూర్‌లో పరిస్థితి వంటి అంశాల నుంచి ప్రజలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. యూసీసీ అమలుతో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ వ్యాఖ్యానించారు. హిందూ-ముస్లిం డైనమిక్స్‌పై మాత్రమే ఎందుకు దృష్టిసారిస్తున్నారని, తమ రాష్ట్రంలోని గిరిజన జనాభాను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మతం కోణంలో నుంచి సమాజాన్ని రెండుగా చీల్చేందుకు ఉద్దేశపూర్వకంగానే బీజేపీ యూసీసీ చర్చ లేవనెత్తినట్టు కేరళ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల విమర్శించారు. కాగా, తాము అధికారంలోకి వస్తే యూసీసీని అమలు చేస్తామని 2019 లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ ప్రకటించింది.


# జె.బి.రాజుకు అభినందన సభ

## ఘనంగా అభినవ అంబేద్కర్ డాక్టర్ జె.బి. రాజు 84వ జన్మదిన వేడుకలు





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ప్రముఖ సామాజిక ఉద్యమ నేత,అలుపెరుగని అద్వితీయ అంబేద్కర్ వాది,గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత డాక్టర్ జె.బి. రాజు 84వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోఠి లోని ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్లో తెలంగాణ ఎస్ సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జె బి రాజు దంపతులచే కేక్ కట్ చేయించి పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెబి రాజు ని స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, పుష్పగుచ్చము ఇచ్చి శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివ భాగ్యారావు తో పాటు బి ఎస్ రాములు, నల్ల సూర్య ప్రకాష్ రావు,అసోసియేషన్ అధ్యక్షుడు బి. దేవదాసు,ప్రధాన కార్యదర్శి కె. సందీప్ కుమార్, కోశాధికారి జి. మరియన్న, సలహాదారులు కె డి రమేష్, గొల్లపల్లి దయానంద్,ఆరేపల్లి రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కు,బహుజనులకు సంబందించిన ఏ సమావేశమైనా నవ యువకుడిలా జె బి రాజు హాజరవుతారని, అంబేద్కర్ భావజాలాన్ని నిబద్ధతతో ఆయన అందరికి తెలియపరుస్తారని అన్నారు. రానున్న తరాలు జె బి రాజు స్ఫూర్తి తో అంబేద్కర్ ఆశయాల సిద్ధి కోసం పోరాటం చేయాలన్నారు. జెబి రాజు కూడా అంబేద్కర్ లాగే మౌలిక, సామాజిక సమస్యల పరిష్కారానికి విస్తృతంగా కృషి చేశారన్నారు. జె బి రాజు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అంబేద్కర్ స్ఫూర్తి తో గ్రామస్థాయిలో ఆయన ఆశయాల కోసం పోరాటం చేస్తున్న వారందరి సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలు జరగడం హర్షణీయం అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్ల ఓటు హక్కు వల్లే ప్రజలందరు తమ తమ హక్కులను సాధించుకోగల్గుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ , మాధవరావు, కేకే ఎం ఫౌండర్ లయన్. డాక్టర్ కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర మాజీ సీఎం విప్లవ పితామహుడు వసంత్ రావు నాయక్ జయంతి

**యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్**



అసిఫాబాద్ జిల్లా జులై 1 (ప్రజాపాలన, ప్రతినిధి) : మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, హరిత విప్లవ పితామహుడు స్వర్గీయ వసంత్ రావు నాయక్ జయంతి, మరియు జాతీయ వ్యవసాయ దినోత్సవాన్ని, యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ లో రైతులతో కలిసి కేక్ కట్ చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హరిత విప్లవ పితామహుడు స్వర్గీయ వసంత్ రావు నాయక్ జయంతిని మహారాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ దినంగా ప్రకటించిందని, వారు రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి వ్యవసాయానికి పెద్దపీట వేశారని అన్నారు. రైతులు నూతన సాంకేతికతో వ్యవసాయాన్ని చేసి అధిక దిగుబడులు పొందాలని అన్నారు. అనంతరం బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగాడే మారుతి పటేల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, బాలేష్,గడ్డల ప్రణయ్, నాగరాజు,ప్రశాంత్, కిరణ్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సంపర్క్ అభియాన్ సమర్థన్ నిర్వహించిన బీజేపీ నాయకులు



సైదాపూర్ ప్రజా పాలన జులై 01: భారతీయ జనతా పార్టీ ప్రతిష్టత్మంగా చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం సైదాపూర్ మండలంలోని రాములపల్లి గుజ్జులపల్లి గోడిశాల గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో .భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ గుర్రాల లక్ష్మారెడ్డి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి గుండ్లపల్లి సర్పంచ్ వీరమల్ల రవీందర్ రెడ్డి అల్పకాలిక విస్తరణ అబ్జర్వర్ గోపాలకృష్ణ బిజెపి మండల ప్రచార కార్యదర్శి దంచనాల శ్రీనివాస్ కోఆర్డినేటర్ భరద్వాజ్ నెల్లి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు కమిటీ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మధిరలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -4 ఎగ్జామ్



మధిర,జూలై1 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 4 ఎగ్జామ్ శనివారం నిర్వహించారు. దీనిలోని భాగంగా మధిర మండలంలోని పలు ఎగ్జామినేషన్ సెంటర్లలో గ్రూప్- 4 ఎగ్జామ్ రాయవలసిన అభ్యర్థులు 3504 మంది.ఉదయం గ్రూప్ -4 ఎగ్జామ్ కు అభ్యర్థులు 2651 మంది హాజరు కాగా 853 మంది గైర్హాజరయ్యారు.మధ్యాహ్నం గ్రూప్ -4 ఎగ్జామ్ కు 3504 మంది హాజరు కావాల్సి ఉండగా 2645 అభ్యర్థుల హాజరు కాగా 859 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 75.60 శాతం మంది ఈ గ్రూప్ -4 ఎగ్జామ్ హాజరైనట్లు సమాచారం.గ్రూప్- 4 ఎగ్జామ్ పోలీసు వారి బందోబస్తు మధ్య రెవిన్యూ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా విజయవంతంగా ముగిసిందని తాసిల్దార్ కృష్ణ తెలియజేశారు.

## హనుమాన్ ఆలయంలో మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే

**ఆలయ అర్చకుడు ఓజ్జెల శిరీష్ శర్మకు సన్మానం**



ఆసిఫాబాద్ జిల్లా జులై 1 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్దవాగు నది తీరాన వెలసిన కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు జెడ్పీటిసి అరిగెల నాగేశ్వర్ రావుతో కలిసి శనివారం మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ సభ ఎలాంటి ఆటంకం లేకుండా, వర్షం రాకుండా సభ జరిగిందని, ఆంజనేయస్వామి దయవల్ల విజయవంతం అయినందుకు ముక్కులు చెల్లించుకున్నామని అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ఓజ్జెల శిరీష్ శర్మ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగేల మల్లికార్జున్యాదవ్,వైస్ ఎంపీపీ పెంటయ్య, సర్పంచులు శ్రీనివాస్, భీమేష్, మిట్ట పోషన్న, గుండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 3 నుండి ప్రగతి సుధామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్కృష్ట సోమయాగం...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూర్వీకుల కాలం నుండి చేస్తున్న యాగమే శ్రీ మహాగ్ని చయన పూర్వక సర్వపృష్ట సర్వస్తోమ అప్తోర్యామ ఉత్కృష్ట సోమయాగమని ప్రగతి సుధామ ఫౌండేషన్ అధినేత జి వి కె రావు అన్నారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రగతి రిసార్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ మహాగ్ని చయన పూర్వక సర్వపృష్ట సర్వస్తోమ అప్తోర్యామ ఉత్కృష్ట సోమ యాగం జూలై 3 నుండి 13 వ తేదీ వరకు శంకర్ పల్లి మండలంలోని బయో డైవర్సిటీ వద్ద ప్రకృతి మాతా ఫౌండేషన్ లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.93 సంవత్సరాల తరువాత ఈ యాగం నిర్వహణ జరుగుతున్నట్లు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూర్వీకుల నుండి చేస్తున్న యాగాలే అని అన్నారు. ఈ సందర్బంగా యాగానికి సంభందించిన బ్రోచర్ ను విడుదల చేశారు.ఈ యాగం అనంత కృష్ణ వాజపేయ యాజి యాజమాన్యంలోజరుగుతుందని,ధర్మాలన్నిటికీ వేదం మూలమని,మట్టి ముంత తో,ఆవు నెయ్యి తో ఈ యాగం నిర్వహించబడుతుందని సోమయాగంలో భాగంగానే నిర్వహించే ఈ అప్తోర్యామ యాగం వల్ల గాలి, నీరు శుద్ధి అవుతాయని, గరుడ పక్షి రూపం ఆధారంగా ఈ యాగాన్ని నిర్వహిస్తారన్నారు,వర్షం సుభిక్షంగా కురవడానికి, దేశం క్షామం నుండి బయట పడడానికి,నిత్య అగ్ని హోత్రం, లోక కళ్యాణం కోసం,పవిత్ర వనాలు ఉన్నచోటే దేవతలు ఉంటారని, నాడు రాజులు చేసే వారని, నేడు దేశంలో ప్రజలు పరస్పర ప్రేమ, స్నేహ భావం తో మెలగాలని ఈ యాగాన్ని చేయ సంకల్పించినట్లు ఆయన తెలిపారు.ఈ యాగానికి విద్యా గణేశానంద స్వామీ వారు హాజరవనున్నట్లు ఆయన తెలిపారు.ఈ యాగానికి ప్రజలందరు ఆహ్వానితులే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు అనంత కృష్ణ వాజాపేయ యాజి, డాక్టర్ శ్రీధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఓ పైన చర్యలు తీసుకోవాలి

**నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ డిమాండ్**



మంచిర్యాల టౌన్, జూలై 01, ప్రజాపాలన : చెన్నూర్ జైపూర్ భీమరం మండలంలోని ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నా మండల విద్యాధికారి పైన చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నూరు పట్టణంలో ఉన్నటువంటి పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేకున్నా వారి పైన ఏలాంటి చర్యలు తీసుకోకుండా, చిన్న మున్సీ పాఠశాల కు ఎలాంటి సౌకర్యాలు లేకున్నా రోడ్ ప్రక్కల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్న పట్టించుకోకుండా కాసులకు కక్కుర్తి పడీ అక్రమాలకు పాల్పదుతున్న చెన్నూర్ మండల విద్యాధికారి ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాల నాయకులను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ రేగుంట క్రాంతి పురేళ్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి: ప్రజా సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, జూలై 01, ప్రజాపాలన : గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట వేదిక వారు అన్నారు. శనివారం రోజున చెన్నూరు లోని గుడిసెల పోరాట కేంద్రం వద్ద ప్రజా సంఘాల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రెండు నెలలుగా గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న పేదల ఇండ్లకు పట్టాలు స్థలాలు ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జులై 03 న జరిగే జిల్లా కలెక్టరేట్ ధర్నాలో జిల్లాలోని పేద ప్రజలందరూ పాల్గొని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరిగేల మహేష్ నగేష్ రేణుక వృత్తి దారుల సంఘం నాయకులు మణి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భూదేవి ఆదివాసీ గిరిజన సంఘం రవి కరీమా తదితరులు పాల్గొన్నారు.

## టీఎక్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రక్షక బటులలకు ప్రాణసమ్రక్షణ శిక్షణ




వేండిపల్లి, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి): టీ ఎక్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సి.పి.ఆర్ చేసి ప్రాణాన్ని ఎలా కాపాడొచ్చు శిక్షణ ఇచ్చిన హాస్పటల్ సిబ్బంది. జి. శంకర్ రాజు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు బేగంపేట్. టి.టి.ఐ డబల్యూ. ఎస్. ఐ సిహెచ్. జ్యోతి, మరియు హాస్పిటల్ టీం హెచ్.ఓ.డి అనస్తీషియా %ఞ% క్రిటికల్ కేర్ డా. ప్రశాంత్, డా. రియాజ్, ఈ.పి డా. కే. శాంతిని, ఎమ్. ఎస్ బిందు సహాయంతో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అబిడ్స్ ట్రాఫిక్ స్టేషన్ సి.ఐ జి. శ్రీనివాస్ వర్మ మరియు సేష్టన్ సిబ్బందికి వివరించారు. ముఖ్యంగా సమన్వయంతో ఊపిరితిత్తుల పునర్జీవనం (సి.పి.ఆర్) ఏ.ఈ.డి (ఆటోమేటెడ్ ఎక్స్టెర్నల్ డిఫిబ్రిలేటర్), మాస్క్ తో కూడిన అంబు బ్యాగ్, ప్రథమ చికిత్స మరియు ఇతర ప్రాథమిక అత్యవసర నిర్వహణ మన దైనందిన జీవితంలో వివిధ సంఘటనలకు కారణం కావచ్చు. కనుక రోడ్ల పై అకస్మాతుగా ఎవరైనా పడిపోయినప్పుడు ప్రథమ చికిత్స అందించడంతో పాటు, సి.పి.ఆర్ విధానం పై ట్రాఫిక్ సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అని హాస్పిటల్ టీంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో యాభై మంది పోలీసులు ఇంకా టిఎక్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ తరపున సి.ఓ.ఓ మిస్టర్ శ్రీకాంత్ వొడ్నాల మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ ని సపోర్ట్ చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**



సైదాపూర్ /ప్రజా పాలన :జూలై 01:కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న... గడపగడప కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ రెడ్డి శనివారం సైదాపూర్ మండలం గుజ్జులపల్లి లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, సరైన న్యాయం జరగాలన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. టిఆర్ఎస్ పాలనలో చిన్న పల్లెలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఆర్భాటాలు చేయడం తప్ప గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం లేదని ప్రవీణ్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహా లో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం అని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పింఛన్ రూ. 5000 ఇస్తామని, అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేల సాయం అందిస్తామని ప్రవీణ్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు యువకులు, మహిళలకు ప్రవీణ్ రెడ్డి పార్టీ కండువా నుత కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రాఘవులు, జిల్లా అధికార ప్రతినిధి మేకల రవీందర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్ట పల్లి కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షులు పల్లేని రవీందర్ రావు, మాజీ సర్పంచ్ లు పోగు రమేష్, జున్నోతుల రాజేందర్ రెడ్డి, దొంత సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు జంపాల కరుణాకర్, నేతుల మధుకర్, గొడిశాల గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల చంద్ర మౌళి, కాశ బోయిన రవీందర్ , సారాబుడ్ల రాజి రెడ్డి, పల్లే గోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సహోదర్ రెడ్డి, మాదం శ్రీనివాస్, గూల్ల విష్ణు, అనగొని శ్రీనివాస్ గౌడ్, ఏర్రల శ్రీనివాస్, చల్లూరి రవీందర్, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో లబ్ది పొందేందుకే బిజెపి కామన్ సివిల్ కోడ్ కుట్రలు




ఆసిఫాబాద్ జిల్లా జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ లకే మేలు చేసిందని పేదలకు చేసింది ఏం లేదని, వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందెందుకే మత విద్వేషాలు రెచ్చగొడుతూ కామన్ సివిల్ కోడ్ తెర మీదికి తీసుకు వస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు, అజీజ్ పాషా మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ టి యు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాల పాలనలో సామాన్య ప్రజలకు అభివృద్ధి చెందటానికి ఎలాంటి పథకాలు రూపొందించక, ఉన్న పథకాలలో కోతలు విధిస్తుందని,దీన్ని గమనించిన ప్రజలు మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ఓడించారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని బీజేపీ నాయకులు రానున్న కొన్ని మాసాలలో ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి జాతీయ నాయకులు, అనుబంధ ఆరెస్సెస్ తో చర్చించి ఉమ్మడి పౌరస్మృతి కోడ్ ని ముందుకు తీసుకునిపోవాలని భావిస్తుందన్నారు. మతచాందసవాదులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని,దీని వల్ల మళ్ళీ అధికారంలోకి రావడానికి బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఎవరైనా అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తారు.కానీ బీజేపీ పాలనలో సామాన్యులకు సంబంధించిన అభివృద్ధి పథకాలు లేకపోవడమే కాకుండా ఉన్న పథకాలలో కోతలు విధించిందన్నారు. ఉదాహరణకు వంద రోజుల పథకంలో వంద రోజుల నుండి నూటయాభై రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తే నాలభైనాలుగు రోజులకు కుదించడం జరిగింది.కోవిడ్ వలన పేదవారు మరింత పేదరికానికి దిగజారితే, దేశ సంపన్నులలో 602వ స్థానంలో ఉన్న ఆదాని నేడు 2వ స్థానికి ఎలా ఎదిగాడో చూడండి.ఇది బీజేపీ ప్రభుత్వ పాలనకు నిదర్శనం అని ఆయన తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలు బిజెపి ప్రభుత్వ పాలనను పసిగట్టి రాబోయే రోజులలో ఐదు రాష్ట్రాలలో జరిగేటటువంటి ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకొని ఖచ్చితంగా ఓడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ,సీపీఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ , సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడగు లక్ష్మణ్ ,ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి భోగే ఉపేందర్ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, సిపిఐ నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డాక్టర్ డే సందర్భంగా ప్రముఖ వైద్యుల వాసిరెడ్డి రామనాథం పలువురు సన్మానం



మధిరజూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ డే సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై పరమావధి కాకుండా సేవాభావంతో, డాక్టర్ గా అన్ని తరగతులకు, పేద ధనిక తేడాలేకుండాసేవలందించి, వైద్య వృత్తిలో మధ్యలో అందరి మన్ననలు అందుకున్నారుతనే కాకుండా తన బిడ్డలను కూడా వైద్యులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించారుకోడలిగా ఒక డాక్టర్ ను కుటుంబంలోకి చేర్చుకున్నారు. మనవడూ అమెరికాలో ఓ పెద్ద డాక్టర్గా ఎదిగాడుసమాజానికి ఎనలేని సేవలందిస్తున్న వైద్య కుటుంబాన్ని యిచ్చి, ప్రముఖ వైద్యునిగా సేవలందిస్తున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథంకి, జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మొండితోక సుధాకర్ చెరుకూరు నాగార్జున టీవీ - 5 నాగరాజు లుశాలువా కప్పి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని కలిసిన మేరు సంఘం నూతన కమిటీ ప్రతినిధులు



మేడిపల్లి, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) :చిలుకానగర్ డివిజన్ మేరు సంఘం నూతన కమిటీ ప్రతినిధులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. చిల్కానగర్ డివిజన్ మేరు సంఘం అధ్యక్షులుగా వెన్ను రమేష్, ప్రధాన కార్యదర్శి నందగిరి రాజు, కోశాధికారి వెన్ను రామకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జోన్ 7 అధ్యక్షులు, రాష్ట్రహడ కమిటీ సభ్యుడు కొత్తపల్లి రమేష్ , ఎన్నికల అధికారిగా జె దేవేందర్, పరిశీలకులు వోడపల్లి ఉపేందర్ లు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జనగర్జన సభను విజయవంతం చేయండి

### మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు



బోనకల్ జూలై 1 ప్రజా పాలన ప్రతినిధి: భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జనగర్జన సభను విజయవంతం చేయాలి అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనగర్జన బహిరంగ సభ మధిర నియోజకవర్గ ఇన్చార్జి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ డి సి సి అధ్యక్షులు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1300 కిలోమీటర్లు, 107 రోజులలో పూర్తి అయిన సందర్భంగా జులై 2న ఖమ్మం పట్టణంలో ఎస్. ఆర్ గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ జనగర్జనను విజయవంతం చెయ్యాలి అని అన్నారు. మధిర నియోజకవర్గం నుండి 50,000 మందితో జనసమికరణ జరిగింది అని ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారన్నారు.పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న మల్లు భట్టి విక్రమార్కకి రాహుల్ గాంధీ చేత భారీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ జన గర్జన సభలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వారి అనుచరగణం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముందు ముందు టిఆర్ఎస్ పార్టీ ,బిజెపి పార్టీ నుంచి భారీ చేరికలు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని పోడు భూములకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, రావినూతల సహకార సంఘం అధ్యక్షులు మైనేనీ నారాయణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్, సత్యనారాయణ ,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగికి వీడ్కోలు సన్మానం





చేవెళ్ల,జూలై 01 (ప్రజాపాలన): చేవెళ్ల ఎస్సి హాస్టల్లో వంట విభాగం (కుక్కు) పదవీ విరమణ పొందిన 'సలీమా బి' ఉద్యోగికీ శనివారం వసతిగృహ ఆవరణలో హాస్టల్ వార్డెన్ సురేష్ గంగాధర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరని అన్నారు. వారు పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. పదవి విరమణ పొందిన తర్వాత వారి శేష జీవితం ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంలో హాస్టల్ విద్యార్థులు మాట్లాడుతూ... అమ్మమ్మ వంటలు కమ్మగా చేసేదని, మా అందరితో ఆప్యాయతగా పలకరించేదని, మాకు జ్వరం వస్తే మందులు వేసి అన్నం తినిపించేదని గుర్తు చేసుకుని అమ్మమ్మ అక్కున చేరి కన్నీరు కార్చారు. అనంతరం సలీమా బి మాట్లాడుతూ... తాను చేసిన ఉద్యోగ సమయ కాలంలో ప్రతి సంవత్సరం విద్యార్థులు వెళ్లిపోతుంటే బాధపడేదాన్ని అని కొత్త విద్యార్థులు రాగానే ఆ బాధను మరిచి సంతోషపడతానని, కానీ ఇప్పుడు పదవి విరమణ సమయం రావడంతో విద్యార్థులను వదిలిపెట్టి వెళ్తుంటే గుండె బరువెక్కుతుందని కళ్ళల్లో కన్నీళ్లు నింపుకున్నారు. పొరపాటున ఏమైనా తప్పులు జరిగి ఉంటే పెద్ద పెద్ద మనసుతో మన్నించాలని అన్నారు. పై అధికారులు తనతో పాటు కలిసి పని చేసిన ఉద్యోగుల దీవెనలు, విద్యార్థుల ప్రేమ ఆప్యాయతలు ఎప్పుడు ఉండాలని కోరారు. ఉద్యోగ కాలంలో వసతి గృహ కుటుంబం తనకు మర్చిపోలేని మధురానుభూతిని మిగిల్చిందని చెప్పారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో షాబాద్ హాస్టల్ వార్డెన్ శేఖర్, వాచ్మెన్ శ్రీనివాస్,ప్రవీణ్, అవుట్సోర్సింగ్ వాచ్మెన్ డెలివేజ్ రాఘవేందర్,సలీమా బి కుటుంబ సభ్యులు కూతురు మోహజాన్ బేగం, అల్లుడు మహమ్మద్ మొయిజ్, మనమరాలు, మిస్బు బేగం, మినాజ్ బేగం, ముస్కాన్ బేగం, మాహేరా బేగం, మనమడు. ముహమ్మద్ ఖాజామొయినోద్దీన్, హాస్టల్ విద్యార్థులు ఉన్నారు.

## క్యాన్సర్ పేషెంట్ కు ఆర్థిక సాయం అందజేసిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో నివసిస్తున్న సరోజణాకు క్యాన్సర్ వచ్చి గత కొంతకాలంగా ఇబ్బంది పడుతుంటే తన భర్త కల్యాణ్ సాయి (జూనియర్ గంటశాల) ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని గజ్జెల సత్యరాజ్ గౌడ్ బీఎల్ఆర్ ట్రస్ ఛైర్మెన్, బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డికి తెలియజేయగా లక్ష్మారెడ్డి స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సైజెన్ శేఖర్, కటర్ల భాస్కర్, శేఖర్ మాస, కోయ్యడ ప్రసాద్ గౌడ్,కట్ట బుచన్న, వీరారెడ్డి, సురేందర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జూలై 3న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

### ప్రజా సంఘాల పోరాట వేదిక



ఆసిఫాబాద్ జిల్లా జూలై 1 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఇండ్లు, ఇండ్లస్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకై ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జూలై 3న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు, డివైఎఫ్ఐ, కేవీపీఎస్, టిఏజీఎస్, ఎస్ఎఫ్ఐ, ఏఐకేఎస్, సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నిరుపేద ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్,రేషన్ కార్డులు, అందని వారు ఈ జిల్లాలో చాలామంది ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో డబుల్ బెడ్ రూములు ఇవ్వని జిల్లా ఏదైనా ఉంది అంటే అది ఆసిఫాబాద్ జిల్లా ఒకటే అన్నారు. చాలామంది నిరుపేదలు అద్దె భవనాల్లో కిరాయిలు కట్టలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికోసం జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి నిరుపేదలకు స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తుందన్నారు. ఈనెల 3న ఆసిఫాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని,అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తమ హక్కును సాధించుకోవాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికిప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ సిఐటియు జిల్లా కార్యదర్శి జాదవ్ రాజేందర్, జిల్లా నాయకులు గొడిసెల కార్తీక్, దుర్గం దినకర్, అల్లూరు లోకేష్, మాలశ్రీ, శ్రీకాంత్,దుర్గం నిఖిల్, పురుషోత్తం, దుర్గం రాజ్ కుమార్, టికనంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెన్ని ఆరోపణలు చేసినా.. ప్రజల అభిమానం నామీద దండిగా ఉన్నాయి: కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై1 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎవరెన్ని ఆరోపణలు చేసిన ప్రజల ప్రేమ, అభిమానం నామీద దండిగా ఉన్నాయని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు.ప్రజాసేవలో నిస్వార్థంగా నా సొంత డబ్బులతో సేవ చేస్తున్నా నాపై బీజేపీ నాయకులు జైపాల్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయలే తప్ప ఇతరులపై తప్పుడు ఆరోపణలు చేస్తే నాయకులు కాలేరని హరిశంకర్ రెడ్డి సూచించారు. దొంగ ఓట్లు వేయించుకునే అలవాటు నీకు ఉంది, నాకు లేదన్నారు. ఇక హౌస్ టాక్స్ విషయంలో హరి శంకర్ రెడ్డి టాక్స్ మిస్ యూస్ అంటున్నాడు అన్ని అవగాహన తెలువక మాట్లాడే విషయాలు హౌస్ టాక్స్ అనేది మున్సిపల్ అధికారులు భువన్ సర్వేలో ఆల్ బిల్డింగ్స్ అప్లోడ్ చేశారు.వాటి టాక్స్ ఆన్లైన్లో ఆటోమెటిగ్గా 1ఏప్రిల్ 2023 డేట్ నుండి ఈరోజు డేట్ వరకు అవుతాయి.కానీ నాకు 4 ఇంటిలో రెండు2 అప్డేట్ ఐనవి,2 అప్డేట్ కాలేదు, నేను పే చేసిన 5000 రూపాయలు పోను మిగతావి కంపల్సరీ అప్డేట్ కాగానే పే చేయాల్సి ఉంటుంది,నా సొంత ఇల్లు 5600 ఉన్నదాన్ని అప్డేట్ చేయగా 15,756 అయింది పే చేశా, మరి యొక్క హౌస్ 900 ఉండగా 3,320 అయింది పే చేశాను, ఇలా చెప్తే జైపాల్ రెడ్డి నువ్వు ఎలక్షన్ అప్పుడు వున్న కమర్షియల్ బిల్డింగ్ కూడా 14 వార్డులో అప్డేట్ కాలేదు కానంతమాత్రాన తమరు అవినీతికి పాల్పడుతున్నట్టేనా? ఇలా తప్పుడు ప్రచారం చేయడమే మీ పనా, నేను ప్రజలతో కలిసి ప్రజాసేవలో నిస్వార్ధంగా నా సొంత డబ్బులతో నేను సేవ చేస్తున్నాను. నిలాగా డబల్ రిజిస్ట్రేషన్స్ , డిస్ప్యూట్స్, కోర్టు కేసులు నాకు అలవాటు లేదు, నాకు నిస్వార్ధమైన సేవ చేసే గుణం మాత్రమే ఉంది ఎదుటివారిపై అనవసరమైన కామెంట్స్ చేయడం అలవాటు లేదు, నీవు నిజమైన సేవకుడు అయితే ప్రజలకు ఏం చేశారో చెప్పండి వాళ్లే నిర్ణయిస్తారు. మీరు మంచా నేను మంచా ఇప్పటికైనా ఇలాంటి నెగిటివ్ కామెంట్స్ చేయకండి, హౌస్ టాక్స్ మిస్స్ చేసేంత నీచమైన క్యారెక్టర్ నాది కాదు, ఆ దుస్థితిలో నేను లేను. ఇప్పటికైనా తప్పుడు ప్రచారం చేయడం మానేసి ప్రజల కు ఏం కావాలో,ఏం చేయాలో తెలుసుకో. నేను 25వ డివిజన్ క్రాంతి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రతి నెల రూ 20 వేలు నా సొంత డబ్బులతో టీచర్లకు జీతాలు ఇస్తున్నాను.అదే విధంగా అను నిత్యం వార్డ్ లో వుంటూ మంచి ఐన,చెడు ఐన,ఎవరికి ఏ ఆపద వచ్చిన రాత్రి పగలు అని తేడా లేకుండా అందుబాటులో ఉంట, వార్డులో ఏ పండుగ ఐన వినాయక చవితి,దసరా,బతుకమ్మ,దుర్గాదేవి ఉత్సవాలల్లో నా డబ్బులు ఖర్చు చేసి, దగ్గరుండి కాలనీ వాసులందరితో కలిసి ఉంటాను.డివిజన్లో 2.50లక్షలతో పలు అభివృద్ధి పనులు చేశాం,ఇంకా ముమ్మందు నా వార్డ్ అభివృద్ధిలో ముందువంచుతానని,నా మీద ఎవరెన్ని ఆరోపణలు చేసిన నా వార్డ్ ప్రజల ప్రేమ,అభిమానం నామీద దండిగా ఉన్నాయని హరిశంకర్ రెడ్డి తెలిపారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 02, జులై 2023

# ఈ కాలం కళాకారుడు...

తెలుగు నేల మీద ఎనభయో దశకం తర్వాత విస్మరణకు గురైన సామాజిక సమూహాల నుంచి కవులు, కళాకారులు, మేధావులు ఎదిగివచ్చారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక నిర్మాణంలోని అసమానతల మీద సంవాదానికి దిగారు. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ఘనీభవించిన వాతావరణాన్ని కదలబార్చారు. మార్క్స్, అంబేద్కర్ సైద్ధాంతిక నేపథ్యం నుంచి పొందిన వీరి అధ్యయన సంస్కారం సాహిత్య నిర్మాణాన్ని ప్రశ్నించింది. సాహిత్య ఇతివృత్తం మీద మాత్రమే కాకుండా శ్కెలి శిల్పం మీద కూడా చర్చ మొదల్కెన కాలమది. ఈ క్రమంలో మార్జినల్కెజ్డ్ వర్గాల భాషను, సౌందర్యాన్ని సాహిత్య, సాంస్కృతిక రంగాలకు పరిచయం చేసారు. ఇదంతా సమాజం యధాతథస్థితి నుంచి ప్రగతి వైపు ప్రయాణించడానికి దోహదపడిరది. అయితే ఈ సంవాదానికి మూలమైన వ్యక్తులు తమ జీవితాల నుంచి అర్ధాంతరంగా నిష్క్రమించారు. ఈ అరుద్కెన వ్యక్తుల మరణం ఆ సమాజానికే తీరని లోటు. మద్దూరి నగేష్‌బాబు, పైడి తెరేష్‌బాబు, కలేకూరి ప్రసాద్, మద్దెల శాంతయ్య, పాటమ్మ భిక్షపతి, ఎర్ర ఊపాలి.... ఇప్పుడు సాయిచంద్. సాయిచంద్ ఈ కాలానికి అరుదుగా లభించిన వాగ్గేయకారుడు. ఉమ్మడి పాలమూరు జిల్లా అమరచింత గ్రామంలో జన్మించాడు. కూతపెట్టు దూరంలో కృష్ణా నది మీద నిర్మించిన జూరాల ప్రాజెక్టు ఉంటుంది. కానీ గొంతులోకి నీళ్లు దిగని ప్రాంతంలో పుట్టాడు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో నిరాశకు గురైన యువత ఆనాడు నక్సల్బరీ మార్గాన్ని ఎంచుకున్నది. ఇలాంటి అనేక ప్రభావాలలో సాయిచంద్ తండ్రి వెంకట్రాములు విప్లవ విద్యార్థి ఉద్యమానికి ఆకర్షితుడు అయ్యాడు. ఎమర్జెన్సీ తెచ్చిన చీకటి కాలాన్ని దాటుకొని వెంకట్రాములు విప్లవ స్వప్నాన్ని కన్నాడు. తెలుగు నేలలో ఆట, పాట మీద కొనసాగిన తీవ్ర నిర్బంధ కాలంలో సాంత్వన కోసం అరుణోదయ కళాసంస్థలో చేరాడు. వెంకట్రాములు తండ్రి మాల చెన్నప్ప కోలాటం కళాకారుడు. తండ్రి గాత్రాన్ని సొంతం చేసుకున్న వెంకట్రాములు పుట్టుకతో వచ్చిన గాత్రానికి విప్లవాన్ని జోడించి విప్లవ కళాకారుడిగా మారాడు. ఇట్లా తాత, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ సాయిచంద్ బాల్యంలోనే కళాకారుడిగా రూపొందాడు. పై చదువుల కోసం హైదరాబాద్‌కు వచ్చి ప్రగతిశీల విద్యార్థి సంఘంలో భాగమయ్యాడు. అధ్యయనం, ఆచరణ కలపోతగా విప్లవ సంప్రదాయాన్ని ఎత్తిపట్టాడు. కానూరి తాత, గద్దర్, రామారావు, గోరటి వెంకన్న, విమల, నాగన్న అందించిన చ్కెతన్యంతో పాటలోని రహస్యాన్ని తెలుసుకోగలిగినాడు. దళిత సమాజం నుంచి ఎదిగిన సాయిచంద్ కంఠానికి మంద్రస్థాయిలో కూడా వీరరసాన్ని పలికించటం తెలుసు. శ్రోతకు ఏ రూపంలో సందేశాన్ని అందించాలో తెలుసు. ఉత్పత్తి వర్గాల భాషకు సౌందర్యాన్ని జోడించి విప్లవ కాల్పనికతను ప్రవేశపెట్టిన కవుల వారసత్వాన్ని సాయి పాటలోకి ప్రవేశపెట్టాడు. గాత్రానికి పరిమితం కాకుండా కవిత్వ రచన వైపు దృష్టిపెట్టి పరిణతి సాధించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో ఎం.ఏ తెలుగు చదివిన కాలంలో సాహిత్య నిర్మాణ సూత్రాలను అభ్యసించాడు. ఆ పరిజ్ఞానంతో పాట కవిత్వాన్ని పండించాడు. ఈ సందర్భంలోనే తెలంగాణ నేలమీద రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష సాహిత్య, సాంస్కృతిక స్థాయిలో కూడా వ్యక్తం కావటం మొదలయ్యింది. ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు విషయంలో సైద్ధాంతిక పరిమితులను కొన్ని రాజకీయ నిర్మాణాలు అనివార్యంగా దాటి తెలంగాణ సందోహంలోకి రాకతప్పలేదు. ఈ నేపథ్యంలోనే సాయిచంద్ తెలంగాణ పాటను ఎత్తుకున్నాడు. విప్లవ సాంస్కృతికోద్యమంలో గూడ అంజయ్య రాసిన ఊరు మనదిరా పాటకు విస్తృత ప్రాచుర్యం కల్పించింది గద్దర్ కనుక చాలా రోజుల వరకు ఆ పాట రచయిత గద్దరే అనుకొనేవారు. ఇలాంటి మరో పోలిక తెలంగాణ ఉద్యమంలో కనిపిస్తుంది. మిట్టపల్లి సురేందర్ రాసిన 'రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా' అనే పాట సాయిచంద్ కంఠం నుంచే ప్రాచుర్యంలోకి వచ్చింది. కనుక ఈ పాట రచయిత సాయిచందే అనేకునేవారు ఇప్పటికీ ఉన్నారు. సురేందర్ ఆ పాటను విప్లవోద్యమం నేపథ్యం నుంచి రాసాడు. కానీ తెలంగాణ ఉద్యమ కాలంలో యువత స్వయం హననం చేసుకుంటున్న సందర్భానికి అన్వయించి సాయిచంద్ పాడేవాడు. ఆ పాటను విన్నంతసేపు శ్రోతలందరూ దుఃఖానికి లోనవుతారు. ఈ శక్తి పాట రాసిన సురేందర్ కలానికి ఎంత ఉందో, పాడిన సాయిచంద్ గళానికి కూడా అంతే ఉంది. విప్లవోద్యమ సందర్భంలో లక్షలాది మందిని కదలకుండా కూర్చోబెట్టే శక్తి గద్దర్ పాటకు ఉండేది. బహుజనోద్యమ సమయంలో మాష్టార్జీ ఆ క్రెడిట్‌ను పొందాడు. ఇక వర్తమానంలో అధికార బీఆర్ఎస్ పార్టీ సభలకు వచ్చిన లక్షలాది ప్రజలను గంటల కొద్ది కూర్చోబెట్టగలిగిన శక్తి సాయిచంద్ గళానికి ఉంది. అందుకే సాయి ఈ కాలపు కళాకారుడు. సాయిచంద్ కేవలం పాటలు పాడేవరకు పరిమితం కాలేదు. ఆయన పాట కవి కూడా. బాల్యంలోనే తల్లిని కోల్పోయి, పాటకు దగ్గరైన సాయికే తల్లి ప్రేమ విలువ అందరి కంటే ఎక్కువ తెలుసు. 'అనురాగాల పల్లవి అమ్మ ప్రేమ/ మమతల కోవెల మణిదీపం మాతృమూర్తి' అని రాయటంలోనే అతని మాతృప్రేమ వ్యక్తమయ్యింది. పాటలోని పాదాలను ఒడుపుగా రాయగల్గటం ఆయనకే సాధ్యమేమో అనిపించేటట్లు పాటను అల్లాడు. ఒక పాదం తర్వాత మరో పాదాన్ని బరువెక్కించి శ్రోతల హృదయాన్ని జలగీతం చేసే శక్తి అతని కలానికి ఉంది. కడుపు నెలపొడుపై పూసి, గర్భసంచిని ఊగే ఊయలగా మార్చిన తల్లి ఔన్నత్యాన్ని శిఖరాయమానం చేసాడు. తెలంగాణ పల్లెను తెల్లని మల్లెపూవుతో పోల్చిన ఈ కవి, కష్టమంతా కడుపులో దాచుకొని నవ్వులను వెదజల్లే నాన్న గురించి కూడా పాటను అల్లాడు. విప్లవం, ప్రత్యేక తెలంగాణ, మానవ సంబంధాల మీదే కాకుండా, కుల వివక్ష మీద కూడా అనేక పాటలు రాసాడు. కులం గోత్రాన్ని ప్రశ్నించాడు. వాటి శాస్త్రీయత ఏమిటో నిరూపణకు రమ్మని సామాజిక సంవాదానికి దిగాడు. సాయిచంద్ సున్నిత మనస్సు కలిగిన కవి. మలినమైపోతున్న మానవ సంబంధాలను నిలబెట్టుకోవడానికి తపించేవాడు. మనిషిని మనిషిగా ప్రేమించి గౌరవించే విలువకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చాడు. మనిషి మాయమైపోతున్న కాలంలో సాయిచంద్ లాంటి అరుద్కెన వ్యక్తిత్వం కోసం తపించవలసిన రోజొకటి వస్తుందేమో! జూల్కె ఒకటో తేది నుంచి నేను దేశవ్యాపితంగా ఉన్న విశ్వవిద్యాలయాల తెలుగు ప్రొఫెసర్లకు పునఃశ్చరణ తరగతులను ఓయూలో నిర్వహిస్తున్నాను. ఆ తరగతులలో సాయిచంద్ జూల్కె మూడున రిసోర్స్ పర్సన్‌గా హాజరై 'మౌఖికపాట- సామాజిక జీవితం' అనే అంశం మీద ఉపన్యసించవలసి ఉండింది. అంతలోపే ఆయన పాట ఆగిపోయింది. ఇప్పుడు రాతిబొమ్మల్లోన కొలువైన శివుడిని ప్రశ్నించే గొంతు కోసం ఆశగా ఎదురుచూస్తూ...

# లేపాక్షి హబ్‌లో రాజకీయ మాయాజాలం

భూముల కేటాయింపు నుండి భూములను చౌకగా కొట్టేసే ఈ క్రమంలో నష్టపోయింది మాత్రం భూములు కోల్పోయిన రైతులు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు. అంటే ఆ బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి ప్రజలు. ఉద్యోగాల ఆశ చూపి తమ పొలాలను పొందిన పెట్టుబడిదారులు, వారికి అండగా నిలిచిన రాజకీయ నేతలు... వేలు, లక్షల కోట్ల రూపాయలు లాభపడుతుంటే...భూములు కోల్పోయి అనాథలుగా మారిన రైతు, కూలీలు వలస జీవులుగా మారారు. పాలకుల ఆశ్రయం వున్న పెట్టుబడిదారులు లెక్కలేనన్ని మార్గాల్లో సంపద పోగేసుకోవచ్చనడానికి సాక్ష్యం లేపాక్షి నాలెడ్జ్ హబ్. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు లేపాక్షి నాలెడ్జ్ హబ్ రావడం ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, లక్షన్నర ఉద్యోగాలు వస్తాయని పాలకులు హామీ ఇచ్చి 2008-09 సంవత్సరాల్లో భూసేకరణ చేపట్టారు. బెంగళూరు- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మొదలైనప్పటి నుండి సుమారు 18 కి.మీ దూరం పొడవున 8,844.01 ఎకరాల భూములు సేకరించారు. ఈ భూములు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి సమీపంలో వున్నాయి. ఇంత విలువైన భూములను రైతుల నుండి చౌకగా సేకరించారు. ఎసైన్డ్ భూమి ఎకరం రూ. లక్ష 75 వేలు, ప్రభుత్వ భూమికి రూ. 50 వేలు, పట్టా భూములకు గరిష్టంగా మూడు లక్షల రూపాయలకు నాటి రాజశేఖర రెడ్డి ప్రభుత్వం సేకరించింది. 2009లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) లేపాక్షి నాలెడ్జ్ హబ్ సంస్థతో ఒప్పందం చేసుకొని అతి చౌకగా రూ.125 కోట్ల రూపాయలకు ఈ మొత్తం భూములను అప్పగించింది. లేపాక్షి నాలెడ్జ్ సంస్థ ఆ తర్వాత 'ఇందూ ప్రాజెక్ట్స్'కు చెందిన సంస్థగా మారింది. ఒప్పందం ప్రకారం భూములు స్వాధీనం చేసుకున్న 10 నుండి 15 సంవత్సరాల్లోపు 8 వేల కోట్ల నుండి 10 వేల కోట్ల పెట్టుబడులతో ఒకటిన్నర లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలి. అయితే పరిశ్రమ స్థాపించిందీ లేదు. ఒక్క ఉద్యోగం ఇచ్చిందీ లేదు.

**పాలకుల తోడుంటే కోట్లల్లో లాభం**

లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల బాగోతం పరిశీలిస్తే ఆశ్రిత పెట్టుబడిదారుల దగ్గర పెద్దఎత్తున సంపద ఎలా పోగుబడుతుందో అర్థమవుతుంది. భూముల సేకరణ, నకిలీ సంస్థల ఏర్పాటు, వివిధ సంస్థల మధ్య భూముల బదలాయింపు, బ్యాంకుల్లో రుణాలు పొందడం, ఎగవేతలు, దివాలా పేరుతో అతి తక్కువ మొత్తాన్ని నిర్ణయించడం, ప్రజా సంపద లూటీ చేయడం వంటి వివిధ దశల్లో జరుగుతుంది. అన్ని దశల్లో పెట్టుబడి లాభపడడం దీని ప్రత్యేకత. ఈ ప్రక్రియలో మొదటి దశ భూముల సేకరణ. భూములు పొందిన ఇందూ సంస్థ ఇక్కడ పరిశ్రమలు స్థాపించడం కంటే ఈ




భూములను ఇతర సంస్థలకు అమ్మడం, బ్యాంకుల్లో తాకట్టు పెట్టి భారీ ఎత్తున సంపద పోగేసుకోవడమే తన లక్ష్యంగా అడుగులు వేసింది. నకిలీ సంస్థలను ఏర్పాటు చేసి వాటికి భూ బదలాయింపు చేయడం రెండవ దశ. లేపాక్షి హబ్‌కు ఇచ్చిన భూముల్లో కొన్ని వేల ఎకరాలను వివిధ సంస్థలకు అమ్మివేసేందుకు లేపాక్షి సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్, లేపాక్షి హెరిటేజ్ వెల్‌నెస్ విలేజ్ ప్రైవేట్ అనే రెండు కొత్త సంస్థలను సృష్టించింది. మొదటి సంస్థకు 2,000 ఎకరాలు, రెండో సంస్థకు 650 ఎకరాలను ఇందూ సంస్థ బదిలీ చేసింది. ఇలా బదిలీ చేయడానికి అవసరమైన ఖర్చుల కోసం ఢిల్లీకి చెందిన 'గ్లోబల్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండియా లిమిటెడ్'తో రూ.5 కోట్లను లేపాక్షి నాలెడ్జ్ అప్పుగా తీసుకుంది. లేపాక్షి తాను సృష్టించుకున్న రెండు సంస్థలకు బదిలీ చేసిన 2,650 ఎకరాల భూమిని ఈ గ్లోబల్ సంస్థకు రూ.238.5 కోట్ల కు 2012 మార్చి 19న ఇందూ సంస్థ అమ్మివేసింది. లేపాక్షి భూముల సేకరణలో జరిగిన అక్రమాలపై విచారణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ భూములను తన ఆధీనంలోకి తీసుకుంది. ఇందూ కంపెనీ గ్లోబల్‌కు రూ.5 కోట్ల అప్పు చెల్లించలేదు. తాము ఇందూ సంస్థకు ఇచ్చిన రూ.5 కోట్లు వడ్డీతో కలిపి రూ.25.84 కోట్లు అయిందని, తమకు ఇస్తామన్నా 2,650 ఎకరాల భూమిని లేపాక్షి సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్, లేపాక్షి హెరిటేజ్ సంస్థలు ఇవ్వలేదని అందువల్ల ఆ రెండు సంస్థలపై దివాలా చర్యలు చేపట్టాలని గ్లోబల్ సంస్థ 2021లో జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) బెంగళూరులో పిటిషన్ వేసింది. 2,650 ఎకరాల భూమి కోసం రూ.238.5 కోట్లు చెల్లించాల్సిన గ్లోబల్ సంస్థ ఇందూకు రూ.5 కోట్లు అప్పు ఇవ్వడమేమిటి?! వందల కోట్ల ఇందూ సంస్థ రూ.5 కోట్ల అప్పు తీర్చలేకపోవడమేమిటి?! అప్పు తీర్చలేదు కాబట్టి దివాలా పద్ధతులు అనసరించి 2,650 ఎకరాల భూమిని (ప్రస్తుత ధర ప్రకారం ఆ భూముల ధర సుమారు రూ.1500 నుండి రూ.1700 కోట్లు) ఆ రూ.5 కోట్లకే గ్లోబల్ సంస్థకు అప్పగించే ప్రయత్నాలు చూస్తుంటే ఆశ్రిత పెట్టుబడి ఎలా సంపదను పోగేసుకుంటుందో అర్థమవుతుంది.

**చౌకగా భూములు కొల్లగొట్టడం**

గ్లోబల్ సంస్థకు బదిలీ చేయాల్సిన 2650 ఎకరాలు పోగా మిగిలిన భూముల్లో 4,191 ఎకరాలను ఇందూ సంస్థ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి పెద్ద ఎత్తున రుణాలను తీసుకోవడం మూడో దశ. ఇలా ఇందూ ప్రాజెక్టు వివిధ భూములను 11 బ్యాంకుల్లో తాకట్టుపెట్టి తీసుకున్న అప్పులు 2019 మార్చి నాటికి రూ. 4,189.95 కోట్లు. ఇందులో లేపాక్షి నాలెడ్జ్ భూములు కూడా వున్నాయి. ఇందూ సంస్థకు ఇచ్చిన మొత్తం రుణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది రూ.996.62 కోట్లతో మొదటి స్థానం. ఇందూ ప్రాజెక్ట్స్ సంస్థ దివాలా తీసినట్లు ఆ తర్వాత మరో అంకానికి తెరతీసింది. రైతులు పంటల సాగు కోసం తీసుకున్న అప్పు సకాలంలో చెల్లించకపోతే వేలం నోటీసులు పంపి, ఆ రైతు అకౌంట్‌లో ఏ డబ్బు పడ్డా వాటిని పాత అప్పుకు వడ్డీతో సహా జమ చేసుకుంటున్న ప్రభుత్వ విధానాలు... బడా కంపెనీలకు ఎలా ప్రజా సంపదను దోచి పెడతాయో ఇందూ ప్రాజెక్ట్స్ దివాలా ప్రక్రియ స్పష్టం చేస్తుంది. ఈ సంస్థకు అప్పు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు క్లెయిమ్ చేసిన మొత్తం 2019 మార్చి 5 నాటికి రూ.4,189.94 కోట్లు కాగా రూ. 4,138.54 కోట్ల అప్పులను రద్దు చేసుకోవడానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అవెూదించాయి! ఎవరి సొమ్ము ఎవరికి దానం చేశారు? మిగిలిన మొత్తాన్ని ఎర్తిన్ ప్రాజెక్టు అనే కంపెనీ, ట్రాన్స్‌మిషన్ అండ్ ప్రాజెక్ట్స్ భాగస్వామ్యంతో రూ.500 కోట్లు చెల్లించగలమని ప్రతిపాదించడం, అప్పులు ఇచ్చిన సంస్థలు అంగీకరించడం వెంటవెంటనే జరిగిపోవడం ఆశ్రిత పెట్టుబడిదారుల పరిణామంలో నాలుగో దశ. ఎర్తిన్ సంస్థ రూ.500 కోట్లు చెల్లించడానికి అంగీకరించడంతో ఇందూ సంస్థ తాకట్టు పెట్టిన ఆస్తులన్నీ ఎర్తిన్ కంపెనీకి వెళ్తాయి. ఇందులో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు సంబంధించిన 4,191 ఎకరాలు వున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఎకరం భూమి రూ. 45 లక్షల నుండి రూ. ఒకటిన్నర కోటి వరకు వుంటుంది. ఈ లెక్కన రూ. 500 కోట్లు చెల్లించే ఎర్తిన్ సంస్థకు లక్షల కోట్ల భూమి స్వంతం అవుతుంది. ఈ ఎర్తిన్ ప్రాజెక్ట్సులో డైరెక్టర్‌గా నేటి ముఖ్యమంత్రి మేనమామ, కమలాపురం శాసనసభ్యుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమారుడు రామానుజుల రెడ్డి వుండడం...కార్పొరేట్ సంస్థలకు, రాజకీయ నాయకులకు ఉన్న బంధానికి నిదర్శనం. భూముల కేటాయింపు నుండి భూములను చౌకగా కొట్టేసే ఈ క్రమంలో నష్టపోయింది మాత్రం భూములు కోల్పోయిన రైతులు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు. అంటే ఆ బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి ప్రజలు. ఉద్యోగాల ఆశ చూపి తమ పొలాలను పొందిన పెట్టుబడిదారులు, వారికి అండగా నిలిచిన రాజకీయ నేతలు... వేలు, లక్షల కోట్ల రూపాయలు లాభపడుతుంటే...భూములు కోల్పోయి అనాథలుగా మారిన రైతు, కూలీలు వలస జీవులుగా మారారు.

# పాక్ దైన్యం తీరేనా..?

రాజకీయ సంక్షోభానికి తోడు, ఆర్థికంగా అష్టకష్టాలు పడుతున్న పాకిస్థాన్‌కు కాస్తంత ఉపశమనం దక్కింది. మూడుబిలియన్ డాలర్ల సాయానికి సంబంధించి ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్)కు, పాకిస్థాన్ అధికారులకు మధ్య ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ విశ్వప్రయత్నం చేస్తున్నా గత ఎనిమిదినెలలుగా ముందుకు కదలని ఈ సంగతిని ఐఎంఎఫ్ కూడా ధ్రువీకరించిన నేపథ్యంలో ఇక ఏ అడ్డంకులూ ఉండకపోవచ్చు. రాబోయే తొమ్మిదినెలల కాలానికి సంబంధించి జరగబోతున్న ఈ తాత్కాలిక సర్దుబాటులో ఆశించినదాని కంటే ఎక్కువే దక్కినందుకు పాకిస్థాన్ నాయకులంతా దేవుడికి కృతజ్ఞతలు చెబుతున్నారు. పాకిస్థాన్ స్థిరంగా అభివృద్ధిపథంలో నడవడానికి ఇది ఉపకరిస్తుందని ప్రధాని షరీఫ్ గొప్పకు పోతున్నారు కానీ, విదేశీమారక ద్రవ్యనిలువలు కుప్పకూలిపోయి, చెల్లింపుల సమస్య ఎదుర్కొంటున్న దేశాన్ని ఈ సాయం మరింత సంక్షోభంలో పడవేసే ప్రమాదమైతే కనిపిస్తోంది. దిగుమతులను నిలిపివేసినప్పటికీ విదేశీమారకం నెలరోజులకే ఉన్నదని, విద్యుత్ సహా పలురంగాలు కుప్పకూలిపోయాయని అంటూ పాక్ ఎదుర్కొంటున్న చాలా కష్టాలను ఐఎంఎఫ్ ప్రస్తావించింది. ద్రవ్యోల్బణం యాభైయేళ్ళ రికార్డు స్థాయికి చేరి, దిగుమతులు నిలిచిపోయి, ఆహార ఉత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటి ప్రజలు కష్టాలుపడుతున్న వార్తలు నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇటీవలే పంజాబ్ ప్రావిన్సులో ప్రభుత్వం ఉచితంగా గోధుమపిండి పంచుతున్న సందర్భంలో తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. వీధి దొంగతనాలు పెరిపోయి, ప్రతిఘటించినవారిని హత్యలు చేయడం వరకూ పరిస్థితి వచ్చింది. ప్రజలు ఈద్ వేడుకలను కూడా చక్కగా జరుపుకోగలస్థితిలో లేరని, చివరకు బలిపశువుల దొంగతనాలు కూడా జరుగుతున్నాయని వార్తలు వస్తున్నాయి. రూపాయి విలువ గణనీయంగా పడిపోయి, వేతనాలు, చెల్లింపులు నిలిచిపోయి, తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ నుంచి విదేశీ కంపెనీలు సైతం తరలిపోతున్నాయి. ముడిసరుకుల దిగుమతి, విదేశీచెల్లింపుల స్తంభన వంటి నిర్ణయాలతో సరఫరా గొలుసు దెబ్బతిని చాలా సంస్థలు ప్లాంట్లను మూసివేశాయి. మంత్రుల స్థాయిని కుదించడం, వారి విదేశీయానాలను రద్దుచేయడం, ప్రభుత్వ వాహనాలను కొనుగోలుచేయకపోవడం వంటి పలు నిర్ణయాలతో షెహబాజ్ ప్రభుత్వం ఓ ఏడువందల మిలియన్ డాలర్ల పొదుపు ప్రణాళికను ప్రకటించినప్పటికీ అది అంతగా ఆచరణసాధ్యం కాలేదు. చివరకు విదేశాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్తులను కూడా అమ్ముకోవాల్సివస్తున్న తరుణంలో, ఇప్పుడు ఐఎంఎఫ్ ప్రకటించిన సాయం ఓ తాత్కాలిక ఉపశమనం. దీని కారణంగా, ఇంతవరకూ తనకు మొఖం చాటేసిన సౌదీ అరేబియా వంటి మిత్రదేశాలు ముందుకు వచ్చి ఎంతోకొంత ఆర్థికసాయం చేస్తాయని పాకిస్థాన్ నమ్మకం. ఐఎంఎఫ్ కేవలం సాయం చేసి ఊరుకోదు. బడ్జెటేతర ఖర్చులు తగ్గించుకోవాలని, సబ్సిడీలు కుదించాలని, పన్నుమినహాయింపులకు స్వస్తిపలకాలని అంటూ రాబోయే కాలంలో ప్రభుత్వం ఎలా నడుచుకోవాలో అది సూచనలు చేసింది. విద్యుత్ సహా చాలారంగాల్లో సబ్సిడీలు అధికంగా ఉన్నాయనీ, చేస్తున్న వ్యయానికి అనుగుణంగా రాబడి ఉండాల్సిందేనని ఆ సంస్థ శాసించింది. తదనుగుణంగా పాకిస్థాన్ చర్యలు ఉండాలి కనుక ఇప్పటికే అధికధరలతో బాధపడుతున్న ప్రజలకు మరింత సెగ తప్పదు. నష్టదాయకమైన ప్రభుత్వ సంస్థల మూసివేత లేదా ప్రైవేటీకరణ విషయంలోనూ ఐఎంఎఫ్ పట్టుదలగా ఉంది. ఆర్థికస్థితిని చక్కదిద్ది, ఒడ్డునపడేసే



పేరిట రేషన్ సరఫరాలనుంచి సెంట్రల్ బ్యాంక్ నిర్ణయాలవరకూ ఐఎంఎఫ్ సమస్తం తన చేతుల్లోకి తీసుకుంది. సాయానికి ప్రతిగా అది పాకిస్థాన్‌ను ఎన్నడూ లేనంత కఠిన నిర్ణయాలకు కట్టుబడేట్టు చేసిందని, వాటిని అమలుచేయడం ప్రస్తుత ప్రభుత్వానికే కాక, రాబోయే ప్రభుత్వానికి కూడా ప్రమాదకరమని నిపుణులు అంటున్నారు. అప్పు దక్కినందుకు సంబరపడవద్దు, మరింత భయానకమైన పరిస్థితులకు ప్రజలు సిద్ధంగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు. పాక్ ప్రస్తుత పార్లమెంటు గడువు ఆగస్టు 12కల్లా ముగుస్తున్నందున, అరవైరోజుల్లోగా అంటే అక్టోబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉంది. తాను ఎలాగూ కుర్చీలో ఉండబోనని, ఆర్థిక సంక్షోభానికి తోడుగా దేశంలో అంతర్యుద్ధ పరిస్థితులను సృష్టించిన ఇమ్రాన్‌ఖాన్ మీద కక్షసాధించడానికి ఇంతకంటే మంచిమార్గంలేదని షెహబాజ్ అనుకొని వుంటారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం..

(మొదటిపేజీ తరువాయి)

మంటల్లో పూర్తిగా దగ్ధమై పోయిన వారిని గుర్తించడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారిందని పోలీసు అధికారులు వ్యాఖ్యానించారు. బస్సు ఎడమ వైపునకు బోల్తా పడిందని, తలుపు పూర్తిగా కాలిపోవడంతో తప్పించుకునే మార్గం లేకుండా పోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 'మంటల్లో చిక్కుకుని వారు ఆర్తనాదాలు చేస్తూ, కాలి బూడిదైపోవడం అంతా మా కళ్ళముందే జరిగినా ఏం చేయలేని నిస్సహాయస్థితిలో ఉండిపోయామని' ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. డీజిల్ ట్యాంక్ లేదా ట్యాంక్‌కు డీజిల్ సప్లయి చేసే పైపు గానీ పేలిపోయి వుండవచ్చని బాధితులను ఆదుకోడానికి వచ్చిన న్యాయవాది సందీప్ చెప్పారు.

అంతా కన్నుమూసి తెరిచేలోగానే జరిగిపోయింది. ఏం జరుగుతోందో అర్థం చేసుకునేలోపు జరగాల్సిన అనర్థం జరిగిపోయందని ఈ ప్రమాదం నుండి బయటపడిన వారు చెప్పారు. చేతులతో గట్టిగా బాది అద్దాలు పగలగొట్టి బయటకు దూక్టేశామని వారు చెప్పారు.

**రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సంతాపం**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు నేతలు ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియజ్జేశారు. ఈ వార్త వినగానే తన హృదయం కలిచివేసిందని రాష్ట్రపతి ట్వీట్ చేశారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి పిల్లలకు రూ. 2లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేలు ఎక్స్‌గ్రేషియాను ప్రధాని ప్రకటించారు.

**మహారాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఎక్స్‌గ్రేషియా**

జరిగిన దుర్ఘటన పట్ల ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీవ్ర విచారం వెలిబుచ్చారు. మరణించినవారి కుటుంబానికి రూ. 5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, తక్షణమే విచారణ జరపాల్సిందిగా వారిని అదేశించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కూడా బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు.

**డిఎన్ఎ పరీక్షలతో గుర్తింపు**

గుర్తు పట్టడానికి వీల్లేకుండా కాలిపోయినందున డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి తద్వారా గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. డిఎన్ఎ గుర్తింపు ముగిసిన వెంటనే మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందచేస్తామని బుల్దానా జిల్లా కలెక్టర్ డాక్టర్ హెచ్.పి. తుముడ్ తెలిపారు.

టైర్ బరస్ట్, అతి వేగం కారణం కాకపోవచ్చు

**ఆర్‌టిఓ నివేదిక**

బస్సు ప్రమాదానికి కారణం టైరు పేలిపోవడం కాకపోవచ్చని అమరావతి ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్‌టిఓ) ఒక నివేదికలో పేర్కొంది. టైరు పేలిపోయిందనడానికి అక్కడ ఎలాంటి ఆధారాలు లేవని అంది. టైర్ పేలిపోతే రబ్బరు ముక్కలు కానీ, టైర్ ఈడ్చుకుపోయినట్టు ఎలాంటి ఆనవాలు కానీ లేవని పేర్కొంది. ఫ్రంట్ యాక్సిల్ అసెంబ్లీ విడిపోవడంతో బస్సు ముందు భాగం రోడ్డును బలంగా తాకిందని, ఆ రాపిడికి మంటలు చెలరేగి ఉండొచ్చని (అప్పటికే బస్సు నడుస్తున్నందున ఇంజను ఆయిల్ ఉష్ణోగ్రతలు కూడా అధికంగా వుంటాయి) నివేదిక తెలిపింది. బస్సు ఎడమవైపు బోల్తా పడి ఈడ్చుకుంటూ వెళ్ళిందని, దీనివల్ల మరింత వేడి పుట్టి వుండవచ్చని తెలిపింది. వేగమే ప్రమాదానికి కారణమని ఎక్కడా చెప్పలేదు. రెండు గంటలా 24నిముషాల్లో బస్సు 152కిలోమీటర్ల దూరం ప్రయాణించింది. అంటే గంటకు 70కిలోమీటర్ల వేగంతో సాగిందని నివేదిక పేర్కొంది.

# గులాబీ నేతల... ఛలో అమెరికా

హైదరాబాద్, జూలై 1, :అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జూలై మొదటి వారంలో తానా సభలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి రావాల్సిందిగా ఇప్పటికే పలువురు నేతలకు ఆహ్వానం అందింది. దీన్ని క్యాష్ చేసుకోవాలని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడికి వెళ్లి ఎంజాయ్ చేయడంతోపాటు పనిలో పనిగా ఫండ్స్ సమీకరించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. అమెరికాలో స్థిరపడిన తమ స్నేహితులను అప్రోచ్ అవుతున్నారు. నిధులు ఇచ్చేలా హామీ తీసుకోవాలని చూస్తున్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు జూలై ఫస్ట్ వీక్‌లో అమెరికాలో నిర్వహించే తానా సభలకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. వారం రోజుల పాటు యూఎస్‌లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకోసం సీఎం కేసీఆర్ నుంచి పర్మిషన్ తీసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు నిర్వహిస్తున్న తానా సభలకు మెజార్టీ ఎమ్మెల్యేలు ఎంజాయ్ చేయడంతో పాటు తమ స్నేహితుల నుంచి ఎన్నికల ఫండింగ్ సేకరించే పనిలో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. అగస్టు తర్వాత ఎప్పుడైనా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే చాన్స్ ఉంది. దీంతో ఎన్నికల ప్రచారం మొదలు, రిజల్ట్ వచ్చే వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గం నుంచి బయటికి వెళ్లడం సాధ్యం కాదు. అందుకని జూలై 3 నుంచి 7 వరకు యూఎస్‌లోని ఫిలడెల్ఫియాలో నిర్వహించే తానా సభలకు వెళ్లి, ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. వారితో పాటు సెగ్మెంట్‌లో తమకు కీలకమైన ఇద్దరు, ముగ్గురు లీడర్లను వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో బీఆర్‌ఎస్‌లో అమెరికా వీసాల హడావుడి నెలకొంది. యూఎస్ టూర్‌ను కొందరు ఎమ్మెల్యేలు ఎంజాయ్‌తో పాటు ఎలక్షన్ ఫండ్ రైజింగ్ కోసం ప్లాన్ చేసుకుంటున్నారు. ఎన్నికల ఖర్చు పార్టీ ఎలాగూ ఇస్తుంది. అయితే అప్పటి వరకు సెగ్మెంట్‌లో పర్యటించేందుకు ఫండ్ అవసరమని ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నారు. అక్కడున్న ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి బస ఏర్పాట్లతో పాటు ఎన్నికల ఫండింగ్‌కు సాయం చేయాలని కోరుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

# మహా రంజు మీద ఉంది రాజకీయం...



హైదరాబాద్, జూలై 1,:తెలంగాణ రాజకీయం రోజురోజూ మారిపోతోంది. వరుస సభలతో ముఖ్యమంత్రి కేసీఆర్.. బీఆర్ఎస్ ట్రిపుల్ టైమ్ విక్టరీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఓవైపు కేటీ రామారావు, ఇంకోవైపు హరీశ్ రావు జిల్లాల పర్యటనల వేగం పెంచారు. మిగిలిన మంత్రులు అడపాదడపా అప్పియరెన్స్ మినహా పెద్దగా యాక్టివిటీ లేకుండానే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో జోరు డే బై డే ఇనుమడిస్తోంది. ఢిల్లీ వెళ్ళి కీలక మంతనాలు సాగించిన టీ.కాంగ్రెస్ నాయకత్వం ఇపుడు జులై 2న ఖమ్మంలో జరగబోతున్న సభ కోసం ప్రిపేరవుతోంది. వంద ఎకరాల భూమిలో భారీ బహిరంగ సభ రెండంశాల ప్రాధాన్యంతో జరగబోతోంది. సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తున్న పాదయాత్రను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క జులై రెండున ముగించబోతున్నారు. చాలాకాలంగా ఊరిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జులై రెండున జరిగే సభలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. ఆయనతోపాటు ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పాత గూటికి చేరబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ నేతల్లో ప్రస్తుతం వున్న స్తబ్దతను తొలగించే చర్యలకు కమలం పార్టీ అధినాయకత్వం సిద్ధమవుతోంది. పార్టీలో వుందామా.. జంపవుదామా అని చూస్తున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎంపీ రాజగోపాల్ రెడ్డిలను ఢిల్లీకి పిలిపించుకుని మాట్లాడిన అమిత్ షా, నడ్డా.. తదుపరి కార్యాచరణకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీకి పిలిచి మరీ మాట్లాడారు. ఇంకోవైపు కేంద్రమంత్రిగా వున్న జి.కిషన్ రెడ్డి కూడా ఎన్నికల ఎజెండాతో అమిత్ షాని కలిసారు. దీనికి కొనసాగింపుగా తెలంగాణ బీజేపీలో సంస్థాగత నియామకాలుంటాయని ప్రచారం జరుగుతోంది. జులై 8న గానీ, జులై 12నగానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో మూడోసారి విజయం కేక్ వాక్ అని భావిస్తున్న గులాబీ దళపతి, సీఎం కేసీఆర్? తెలంగాణలో సభలు నిర్వహిస్తూనే పొరుగు రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీని విస్తరించే యత్నాలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా రెండ్రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటించి వచ్చారు. రాజు వెడలె రభసకు అన్నట్లుగా ఆరు వందల వాహనాల కాన్వాయ్‌తో కేసీఆర్ మహారాష్ట్రలోని తుల్జాపూర్, పండరీపూర్‌లకు వెళ్ళి వచ్చారు. అయితే, రెండ్రోజుల పాటు అక్కడ వున్నా పార్టీలో చేరికలకు సంబంధించిన ఒక్కటే సమావేశం జరగింది. మిగిలినదంతా టెంపుల్ టూరిజంలాగే జరిగింది. తుల్జాపూర్‌లో శక్తిపీఠం భవానీ మాత సందర్శనం, పండరీపూర్ విఠలేశ్వరుని దర్శనం చేసుకుని వచ్చారు. అయితే కేసీఆర్ మహారాష్ట్ర టూర్ గురించి చెప్పాలంటే ఆయన భారీ కాన్వాయ్ ప్రధాన చర్చనీయాంశం. తనతోపాటు 12 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అలా భారీ బ?ందంతో ఆయన'మహా'పర్యటన సాగింది. ప్రస్తుతం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు కేసీఆర్ రెడీ అవుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్ రావు జిల్లాల పర్యటనల వేగం పెంచారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు, ఆరోపణల జోరు పెంచారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కర్నాటక విజయమిచ్చిన ఉత్సాహం ఇంకా కొనసాగుతోంది. టీపీసీసీ రేవంత రెడ్డి తన వనితీరును మార్చుకోవడం, అధిష్టానం సైతం తెలంగాణ విషయంలో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటూ వుండడంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి బ్రేక్ వేయగలిగేది కాంగ్రెస్ పార్టీనే అన్న మెసెజ్ పంపగలుగుతున్నారు. రెండ్రోజుల పాటు ఢిల్లీ కేంద్రంగా టీ.కాంగ్రెస్ వ్యవహారాలు జోరుగా సాగాయి. అంతిమంగా జులై 2న ఖమ్మంలో సభ నిర్వహించాలని నిర్ణయించారు. అదే సభలో తన సత్తా చాటడం ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయించారు. సుదీర్ఘంగా సాగుతున్న పాదయాత్రకు ముగింపుగా సభకు ప్లాన్ చేశారు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. ఖమ్మం టౌను శివార్లలో వంద ఎకరాల్లో సభ నిర్వహణ ఏర్పాట్లు ఆల్ రెడీ మొదలయ్యాయి. జూన్ నెలలోనే ప్రియాంకనో, రాహుల్ గాంధీనో వస్తారనుకున్నా అది కాస్తా జులై రెండుకు వాయిదా పడింది. సభల నిర్వహణ ఏర్పాట్లతోపాటు మాటల్లోను దూకుడు పెంచారు కాంగ్రెస్ నేతలు. కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత అరెస్టులో జాప్యమెందుకంటూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహనను తెరమీదికి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. ఖమ్మం సభ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జులై నెలాఖరునాటికే సగం అసెంబ్లీ సీట్ల అభ్యర్థులను ఖరారు చేసి, వారిని గ్రౌండ్ స్థాయిలో వర్క్ చేసుకోమని చెప్పాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రయోగం సత్ఫలితాలని ఇస్తుందా లేక పార్టీలో అసంతృప్తుల సంఖ్యను పెంచి కొత్త తలనొప్పులు తెస్తుందా అన్ని వేచి చూడాలి. కర్నాటక ఎన్నికల తర్వాత చతికిల పడిన తెలంగాణ బీజేపీ నేతల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు పార్టీ హైకమాండ్ సమాలోచనలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ముందుగా ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను ఢిల్లీకి పిలిచి చర్చలు జరిపారు అమిత్ షా, జేపీ నడ్డా. ఆ తర్వాత రెండ్రోజులకే టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ని, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డిలను పిలిచి మాట్లాడారు వారిద్దరు. ఈక్రమంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని మారుస్తారంటూ మీడియాకు లీకులొచ్చాయి. సంజయ్ కుమార్‌ని కేంద్ర మంత్రిని చేసి, కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలిస్తారన్నది ఆ లీకుల సారాంశం. అయితే ఈ ప్రచారాన్ని సంజయ్, కిషన్ రెడ్డిలతోపాటు తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంఛార్జీ తరుణ్ ఛుగ్ ఖండించారు. తెలంగాణ నాయకులతో జరిపిన చర్చల సారాంశాన్ని అమిత్ షా ప్రధాని నరేంద్ర మోదీకి వివరించిన దరిమిలా త్వరలో కొన్ని నియామకాలు వుండవచ్చని తెలుస్తోంది.

తాజాగా హైదరాబాద్ రింగు రోడ్డు చుట్టూ ఓ రైల్వే ప్రాజెక్టు, కాజీపేటలో రైల్వే వ్యాగన్ల తయారీ కేంద్రం, వర్క్‌షాపు, హైదరాబాద్ నుంచి యాదాద్రి దాకా ఎంఎంటీఎస్ పొడిగింపు, కరీంనగర్–హసన్ పర్తి మధ్య రైల్వే లైను సర్వే వంటి కీలకాంశాలపై కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జులై 8న గానీ, జులై 12న గానీ మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్నట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది. కాజీపేటలో వ్యాగన్ల తయారీ ప్యాక్టరీతోపాటు వర్క్‌షాపులకు మోదీ శంకుస్థాపన చేస్తారని చెబుతున్నారు.

# వలస నేతలకు హ్యాండేనా...?

హైదరాబాద్, జూలై 1, :తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వేడి పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ప్రస్తుత శాసనసభ్యులు సీనియర్ బీఆర్ఎస్ నాయకులతో పాటు, ముఖ్యంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కి మారిన నియోజకవర్గాలలో, జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల నుండి బీఆర్ఎస్ ఎన్నికల టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. దీంతో బీఆర్ఎస్ సందిగ్ధంలో పడింది. పార్టీలోని వివిధ వర్గాల మధ్య ఉన్న అంతర్గత కుమ్ములాటలు మరింత రక్తి కట్టిస్తున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యర్థుల నుంచి ప్రతికూల ప్రచారాలు రూపుదిద్దుకుంటున్నాయి. అంతర్గతపోరుకు ఆజ్యం సర్వే రిపోర్టులు సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తూ టార్గెట్ ను పేలవంగా చూపిస్తున్నాయి. ఇంకా, తమకు టిక్కెట్లు నిరాకరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారనే ప్రకటనలతో ఇలాంటి పోస్టులు అప్‌లోడ్ అవుతున్నాయి. దీంతో పలువురు నేతలు బీఆర్ఎస్‌ను బెదిరింపులకు గురి చేస్తున్నారు. రాబోయే ఎన్నికలలో పోటీ చేయడానికి ఖచ్చితంగా టిక్కెట్ కోసం తమ అన్వేషణలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరాలని చూస్తున్నారు. 2018 లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌కి మారిన సబితా ఇంద్రారెడ్డి ప్రాథినిధ్యం వహిస్తున్న ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం నుండి తనకు టిక్కెట్టు హామీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ నాయకుడు తీగల కృష్ణా రెడ్డి బెదిరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే వారు కూడా కేసీఆర్, కేటీఆర్ ముందు బలప్రదర్శన చేస్తున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌ని స్వాగతించడానికి ప్రధాన ప్రదేశాలలో హోర్డింగ్‌లు, కటౌట్‌లు పెట్టడానికి ఆశావహులు కూడా ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. ఈ పోటీ గ్రూపుల మధ్య భౌతిక ఘర్షణలకు కూడా దారితీస్తోంది. రెండు రోజుల క్రితం కేటీఆర్ స్కైవాక్‌ను ప్రారంభించేందుకు ఉప్పల్‌కు వెళ్లగా.. అక్కడ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో పాటు జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సోదరుడు బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భర్త మోతె శోభన్ రెడ్డి బల ప్రదర్శన దిగడం అధికార పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి మారిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి టికెట్ విషయంలో బీఆర్ఎస్ నేత ఎం. రామ్‌మోహన్‌గౌడ్‌తో వాగ్వాదానికి దిగగా, టికెట్ ఇవ్వకుంటే పార్టీ నుంచి వైదొలుగుతానని రామ్‌మోహన్ గౌడ్ బెదిరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి స్థానిక బీఆర్ఎస్ నాయకుడు బండి రమేష్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు ఆర్.నాగేందర్, వి.జగదీశ్వర్ గౌడ్ నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న చేవెళ్ల ఎంపీ జి. రంజిత్ రెడ్డి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. మేడ్చల్‌లో ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మల్లారెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు 2016లో టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి ఫిరాయించడంతో 2018లో సుధీర్‌రెడ్డి స్థానంలో మల్లారెడ్డికి మేడ్చల్ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. సుధీర్ రెడ్డి అప్పుడు తిరుగుబాటు చేయకపోయినా, ప్రస్తుతం మేడ్చల్ టికెట్ డిమాండ్ చేస్తూ పార్టీపై తిరుగుబాటు చేస్తున్నారు. ముషీరాబాద్ లో ఎమ్మెల్యే ముటా గోపాల్ కు స్థానిక బీఆర్ ఎస్ నాయకులు ఎంఎన్ శ్రీనివాసరావు, రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్ రెడ్డిల నుంచి వ్యతిరేకత ఎదురవుతోంది. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌పై స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, డీపీరెడ్డి, బీఆర్ఎస్ గోల్నాక కార్పొరేటర్ డి. లావణ్య భర్త డి. శ్రీనివాస్‌గౌడ్‌ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇవి కాకుండా, పార్టీ నాయకత్వం తమకు టిక్కెట్లు నిరాకరించిన సందర్భంలో కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వారి స్థానంలో తమ బంధువులను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది సమస్యను మరింత జటిలం చేస్తుంది.

# ఈ సారైనా ప్రోటోకాల్ పాటిస్తారా ..?

హైదరాబాద్, జూలై 1, :ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఎప్పుడు ఖరారైనా అందరికీ ముందుగా వచ్చే సందేహం ఒక్కటే. ప్రోటోకాల్ ప్రకారం కేసీఆర్ ఆహ్వానం పలుకుతారా లేదా అనే. అయితే గత కొంత కాలంగా కేసీఆర్.. ప్రధాని మోదీకి ఆహ్వానం పలకడం లేదు. ఢిల్లీలో సమావేశం అయ్యేందుకు కూడా ప్రయత్నించడం లేదు. అయితే అప్పట్లో కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటించి ఉన్నారు. ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. కానీ ఇప్పుడు అలాంటి యుద్ధ వాతావరణం లేదు. కేసీఆరే వెనక్కి తగ్గి తేలిక పాటి వాతావరణాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య ఏర్పాటు చేసుకున్నారని చెబుతున్నారు. మరి ఇప్పుడు కేసీఆర్ స్వాగతం చెబుతారా ?ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూలై 8న ఆయన తెలంగాణలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా మోడీ వరంగల్ కు రానున్నారు. రైల్వేశాఖ ఆధ్వర్యంలో కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వేగన్ ఓవర్ హోలింగ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన చేస్తారు. 200 ఎకరాల్లో రూ. 10 వేల కోట్లతో టెక్స్ టైల్ పార్కును కేంద్ర ప్రభుత్వం నిర్మించబోతోంది. ఆ తర్వాత హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసే బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధాని మోదీ పాల్గొనేవన్నీ అధికారిక పర్యటనలే. బహిరంగసభ అధికారికమా.. పార్టీ పరమైన కార్యక్రమమా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రధాని మోదీ అధికారిక కార్యక్రమాల కోసం ఏ రాష్ట్రానికి వెళ్లిన అక్కడి సీఎంలు పాల్గొంటారు. బీజేపీ విధానాలపై ఎంత తీవ్రంగా వ్యతిరేకించినా.. మోదీ పై విమర్శలు చేసినా సరే .. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ , తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ సీఎం విజయన్ వంటి వారు ప్రధాని వస్తే ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం పలుకుతారు. కానీ సీఎం కేసీఆర్ మాత్రం ఇష్టపడలేదు. గతంలో చినజీయర్ ఆశ్రమంలో సమతా విగ్రహాన్ని ప్రారంభించడానికి వచ్చినప్పుడు కానీ.. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయడానికి వచ్చినప్పుడు కానీ ఆయన స్వాగతం చెప్పలేదు. సీనియర్ మంత్రి తలసానికి ఆ బాధ్యతలిచ్చారు. ఈ అంశంపై రాజకీయ దుమారం కూడా రేగింది. సీఎంను ఆహ్వానించలేదని ఓ సారి బీఆర్ఎస్ మంత్రులు విమర్శించారు..కానీ ఆహ్వానం పంపామని కేంద్ర మంత్రులు ఖండించారు. తర్వాత ఆ వివాదం సద్దుమణిగింది కానీ..ప్రధాని మోదీ పర్యటన ఎప్పుడు ఉన్నా .. తెరపైకి వస్తూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. బీజేపీపై కేసీఆర్ యుద్ధం దాదాపుగా ఆపేశారు. విమర్శలు కూడా చేయడం లేదు. తప్పని సరి సందర్భం వస్తే .. కాంగ్రెస్, బీజేపీ రెండింటిని విమర్శిస్తున్నారు. బయటకు చెప్పకపోయినా రెండు పార్టీల మధ్య యుద్ధ వాతావరణం మాత్రం లేదని.. తేలిక పడిందని అందరికీ స్పష్టత వచ్చింది. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలువురు కేంద్ర మంత్రుల్ని కూడా కలిసి వచ్చారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు వస్తే ఆయనకు కేసీఆర్ స్వాగతం చెప్పే అవకాశం ఉందన్నది ఎక్కువ మంది అంచనా వేస్తున్న విషయం. అయితే ఇలా ఆహ్వానం చెబితే రెండు పార్టీల మధ్య అవగాహన నిజమేనని ఎక్కువ ప్రచారం జరుగుతుంది.

## ప్రభుత్వ పరిపాలనలో నూతన ఒరవడికి శ్రీకారం చు ట్టిన ముఖ్యమంత్రి వైయస్ జగన్: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు



జుజ్జూరు జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మండల ప రిధిలోని జుజ్జూరు చెన్నారావుపాలెం తదితర గ్రామా లలో జగనన్న సురక్ష క్యాంపులకి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూవిప్లవాత్మక సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్ర జలకు మరింత చెరువుగా ప్రభుత్వ పరిపాలన విధా నం ఉందన్నారుఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారుగత చంద్రబాబు హయాంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు జన్మభూమి కమిటీల దోపిడీకి హద్దే లేదని దుయ్యబట్టారుఈ కార్యక్రమం లో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమ ర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహ నాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, సర్పంచులు కోటి, పత్తిపాటి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ ఆదాం, నాగుల్ మీరా, ఉప సర్పంచ్ పసు పు లేటి సాయిబాబు, ఎమ్మార్వో, ఎంపీడీవో తదిత రులు పాల్గొన్నారు

## ప్రజల కష్టాలు తీర్చేందుకే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం: మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట జులై 1 ప్రజా పాలన ప్రతినిధి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్ట ణంలో 9వ వార్డు తొర్రగుంటపాలెంలో వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరావు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వార్డులో పర్యటించారు. వార్డులోని ప్రజలు తమ స మస్యలను తాతయ్యకి చెప్పుకున్నారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూనాలుగేళ్లుగా జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు నరకయాతన పడుతున్నా ర న్నారు నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయా యి చెత్త పన్ను కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు ఇంటి పన్ను పెంచి ప్రజలను పిడిస్తున్నారన్నారు. మహిళల కష్టాలు చూసిన తర్వాత తెలుగుదేశం పార్టీ మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తాం, దీపం పథకం కింద ప్రతి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉ చిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు, తల్లికి వం దనం పేరుతో పిల్లల చదువు కోసం ఒక్కొక్కరికి రూ .15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ. 30 వే లు ఇస్తామన్నారు, టిడిపి అధికారంలోకి వచ్చిన త ర్వాత 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం, ప్రతి నెల నిరుద్యోగులకు రూ. 3 వేలు ఆర్థిక సాయం అం దిస్తామన్నారు.రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం మని, ప్రజల కష్టాలు తీర్చి అందరి భవిషత్తుకు గ్యారంటీ తెలుగుదేశం మా త్రమే అన్నారు.ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, ఇ ర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైలేశ్వర రావు, (బుడ్డి), గంజనబోయిన శ్రీను, గుగ్గిళ్ళ శివ త దితరులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష క్యాంపులలో ప్రజలకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జూలై 1 ప్రజా పాలన ప్రతినిధి జగనన్న సురక్ష క్యాంపులలో భాగంగా శనివారం ఏర్పాటు చే సిన కార్యక్రమంలో ప్రజలకు కావాల్సినటువంటి అన్ని రకాల సర్టిఫికెట్లను స్థానిక ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ చేతుల మీదగా అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి ఆయన మాట్లాడుతూజగనన్న సురక్ష ను ప్రజ లు సద్వినియోగం చూసుకోవాలన్నారుచంద్రబాబు హయాంలో ప్రజలు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాలు చుట్టూ నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంద న్నారుజగనన్న సురక్ష క్యాంపుల్లో జనన, మరణ, కు ల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, లావాదేవి మ్యూటేషన్, ఆధార్ కు ఫోన్ నెంబర్ అ నుసంధానం, సిసిఆర్సి కార్డులు, కొత్త రేషన్ కార్డు లే దా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించిన కు టుంబ వివరాలు మార్పులు, చేర్పులు వంటి 11 రకా ల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నారుఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏ ఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాకాలపాటి కిరణ్, తా నూరి రాము, పట్టణ పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేం దర్ రెడ్డి, కృపారావు, అచ్చి చినబాబు, సిఐ హనీష్, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, సచివాలయ సి బ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్తికర స్థాయిలో సమస్యల పరిష్కారమే సురక్ష

**ఏ ఒక్క లబ్ధిదారుడు సంక్షేమానికి దూరంగా ఉండకూడదు**
**ప్రజా వినతులను తెలుసుకొని సమస్యలను పరిష్కరించండి**
**సురక్ష ధ్రువీకరణ పత్రాల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి**



సత్తెనపల్లి: ప్రజాపాలన : గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఏ ఒక్కరూ సంక్షేమానికి దూరం కాకుండా, సంతృప్తికర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే "సురక్ష" కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని రాష్ట్రజల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని మక్కెన ,గుడిపూడి గ్రామాలలో జరిగిన సురక్ష క్యాంపులలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ ఎస్ సురేష్ లు సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సచివాలయాల నుండి 53 రకాల సేవలను మనం అందిస్తున్నామన్నారు. చిన్నచిన్న లోపాలతో ఈ సేవలు పొందలేని వారి వద్దకే వెళ్లి , వారి వినతలు తెలుసుకొని వారి ధ్రువీకరణ పత్రాలకు అవసరమైన సమాచారం సేకరించి క్యాంపుల వద్ద ఉచితంగా సంబంధిత పత్రాలను అందించడం సరికొత్త పరిపాలన విధానమన్నారు. ఈ క్యాంపులో తక్షణం పరిష్కారం కాని వాటిని ప్రత్యేకంగా సమయం తీసుకుని నూరు శాతం పరిష్కారం అయ్యేలాగా వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది అధికార గణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . అనంతరం గుడిపూడి గ్రామంలో 286 దరఖాస్తులును వాలంటీర్లు సేకరించగా 286 దరఖాస్తులకు ధ్రువీకరణ పత్రాలను క్యాంపులో మంజూరు చేసి లబ్ధిదారులకు అందించారు. పెద్దమక్కెన గ్రామములో 178 దరఖాస్తులు రాగా 163 మంది లబ్ధిదారులకు ఆయా దృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏపీ డి సుధాకర్, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళ విజయభాస్కర్ రెడ్డి, జె సి ఎస్ ఇన్చార్జ్ బొంతు వెంకటరెడ్డి, కట్టా సాంబయ్య, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, ధూళిపాల పిసిఎస్ అధ్యక్షులు నలబోతు శివన్నారాయణ, గుడిపూడి గ్రామ సర్పంచ్ తిరుపతిరావు, ఎంపిటిసి రోసిరెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, వాసు, వేమారెడ్డి, మర్రి పూర్ణయ్య, గుడిపూడి పిఎసిఎస్ అధ్యక్షులు బాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఓబయ్య, మార్కు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి: జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 30: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుజ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ నేడు జగ్గంపేట నియోజకవర్గం లో బస్సు యాత్ర ప్రారంభిస్తున్నామని ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి టిడిపి నాయకులు ఇందులో పాల్గొంటారని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జగ్గంపేట నియోజకవర్గంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగింది. దీనిలో భాగంగా నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన జగ్గంపేటలో మోడ్రన్ డిగ్రీ కళాశాల ఆవరణలో గల ప్రదేశములో రెండు కోట్ల రూపాయలతో కాపు కళ్యాణ మండపం మరో రెండు కోట్ల రూపాయలతో ఆడిటోరియం ను పనులు ప్రారంభించడం జరిగింది. తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిపై శ్రద్ధతీకపోవడంతో మధ్యలోనే వాటి పనులు ఆగిపోయాయి. మల్లవరం ఎత్తిపోతల పథకం నిమిత్తం గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 132 కోట్ల రూపాయలను కేటాయించి సుమారుగా 9,000 ఎకరాల భూములకు సాగునీరు అందించేందుకు మొల్లేరు మల్లవరం గోవిందపురం గ్రామాలకు త్రాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిర్మాణం ఎక్కడ ఒక్క అడుగు ముందుకు వేయలేదు. అదేవిధంగా గోవిందపురంలో సచివాలయ నిర్మాణాలు తోపాటు జగ్గంపేట పట్టణంలో పలు సంక్షేమ కార్యక్రమాలను తుంగలో తొక్కారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నాలుగు సంవత్సరాల్లో చేసిన అరాచకాలను ప్రజలకు తెలియజేసేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జగ్గంపేట, గండేపల్లి, గోకవరం మండలాల్లో ఈ బస్సు యాత్ర నిర్వహించనున్నారు దీంతో పాటు రచ్చబండ కార్యక్రమాన్ని గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట లో పరిణయ ఫంక్షన్ హాల్ లో ముగింపు సభ జరుగుతుందని ఈరోజు జరిగే బస్సు యాత్రకు నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వచ్చి విజయవంతం చేయాలని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## ఆ నియోజకవర్గంలో గెలుపు కోసం వైసిపి కుట్రలు, బోగస్ ఓట్లపై తిరుపతి ఆర్డీఓను కలిసిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్, ప్రజాపాలన న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మళ్లీ దొంగ ఓటర్ల ప్రక్రియ ప్రారంభించారని, దొంగ ఓట్ల కోసం, ఓటర్లను చంపేస్తారా అని, స్వయంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కార్యాలయంలో దొంగ ఓటర్లను నమోదు చేయిస్తున్నారని, కోవిడ్ సమయంలో ఎవ్వరిని బయటకు రానివ్వకుండా ఎమ్మెల్యే పిఆర్వో భాస్కర్ నాయుడు ఈ తతంగాన్ని నడిపించారని, భాస్కర్ నాయుడు పై ఎసిబి కేసులు ఉన్నా పిఆర్వో గా నియమించుకుని కుట్రలు పన్నారని, బిసి, ఎస్సీల బూతులు మార్చి ఓటర్లను అయోమయానికి గురి చేశారని, మా సొంత ఊరిలో ఉన్న బూతును తీసుకెళ్లి 4కిలోమీటర్ల అవతల ఉన్న వడ్డేపల్లిలో కలిపేశారని, అలా నియోజకవర్గంలో టీడీపీ సానుభూతి పరులు ఎక్కువగా ఉన్నా బూతులన్నింటిని మార్చేశారని, డోర్ నెంబర్ లేని ఇళ్లలో భారీగా దొంగ ఓట్లు చేర్చారని, ఓటరు నెంబర్ ఒకటే ఉన్నా ఇంటి పేర్లు, తండ్రి పేర్లు మార్చి తిరుపతి ఓటర్లను చంద్రగిరిలో భారీగా చేర్చారని, ఇలాంటి ఓట్లు 9వేలు ఆధారాలతో పాటు దొరికాయని, ఎమ్మార్వో కార్యాలయంలోని కంప్యూటర్ కు ఉన్న పాస్వర్డ్ తో ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఓట్లు తొలగించారని, ఉదాహరణకు బూత్ నెం. 116లో 1160ఓట్లు ఉంటే టిడిపి సానుభూతి పరులైన 335మంది ఓట్లు తొలగించారని, అగరాల పంచాయితీలో 832ఓట్లు ఉంటే 312 ఓట్లు డెలీట్ చేశారని, ఏజీ పల్లెలో బూత్ నెం 122లో 873 ఓట్లు ఉంటే 591 టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించేశారని, చివరకు రామిరెడ్డిపల్లిలో వైసీపీ అసమ్మతి నేత కుటుంబ సభ్యుల ఓట్లు కూడా తీసేశారని, ఇలా 85శాతం టిడిపి సానుభూతి పరులు ఓట్లు గల్లంతు చేశారని, మొత్తం 18వేల మంది ఓట్లు తొలగిస్తే అందులో 15వేల ఓట్లు టిడిపి సానుభూతి పరులవే ఉన్నాయని, ఇక డబుల్, త్రిబుల్ ఎంట్రీ ఓట్లు 9 నుంచి 15వేలు ఉన్నాయని, ఓటరు లిస్టులో పేరు తొలగిస్తే ప్రజలను చంపినట్లే కాదా..? ఇది న్యాయమేనా..? ప్రజలను చంపి గెలవాలనుకుంటే నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏవిధంగా చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేసే వరకు పోరాడుతానని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, కలెక్టర్, ఆర్డీవోలకి ఫిర్యాదు చేశానని, ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని, దొంగ ఓట్లతో గందరగోళం సృష్టించినా చంద్రగిరి కోటపై టిడిపి జెండానే ఎగురుతుంది. బోగస్ ఓట్లపై తిరుపతి ఆర్డీఓను కలిసిన అనంతరం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఈ ఆరోపణలు చేశారు.

## అమ్మఒడి..పేదింట చదువుకు భరోసా: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జులై 1 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృ హంలో జగనన్న అమ్మఒడి పథకాన్ని ప్రవేట్ పాఠశా లల విద్యార్థులకు కూడా అందజేస్తున్న సందర్భంగా జగ్గయ్యపేట డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియే షన్ వారు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సా మినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు ప్రవేట్ పాఠశాలల విద్యార్థుల తల్లులకు అమ్మ ఒడి అందించడం సం తో షమన్నారు. నాలుగో విడత అమ్మఒడి ద్వారా జగ్గ య్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 26.95 కోట్ల అం దివ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. అనంత రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకి కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,ఎస్టీ విభాగం అధ్యక్షులు బాద్దు నా యక్, జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు కొమరగిరి భ రద్వాజ్,గౌరవ అధ్యక్షులు బొల్లా శ్రీనివాస్,కార్యదర్శి షేక్ కాలేషా,కోశాధికారి బోన్నం ప్రతాప్ రెడ్డి,మరియు వివిధ పాఠశాలల అధినేతలు పాల్గొన్నారు.

## చినగార్లపాడులో జగనన్న సురక్ష





కారంపూడి... జులై 01... ప్రజాపాలన... ప్రతినిధి :మండలం లో నీ చినగర్లపాడు గ్రామం లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు గ్రామము లో ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ప్రజలందరూ జగనన్న ప్రభుత్వం లో కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు లబ్ధిదారులను అందర్నీ గుర్తించి పూర్తిస్థాయిలో ధ్రువపత్రాలు ను జారీ చేసుకోవాలన్నారు అనంతరం లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలు గౌరవ అధికారులు లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో అద్దయ్య తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీరామచంద్రమూర్తి డ్రామా పిడి జోసఫ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ కీర్తి స్రవంతి కరెంటు ఏఈ కోటేశ్వరరావు ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి జె సి ఎస్ కన్వీనర్ అల్లు వెంకటేశ్వర్ రెడ్డి సచివాలయ సిబ్బంది స్థానిక సర్పంచ్ గ్రామ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## "2023 నాటా అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సి" అవార్డ్ ను అందుకున్న కొమ్మినేని శ్రీనివాస రావు




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై 1: "2023 నాటా అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సి" అవార్డ్ ను సీనియర్ జర్నలిస్టు, ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు భారతీయ కాలమాన ప్రకారం శనివారం అందుకున్నారు. అమెరికా లోని "డల్లాస్"లో జరిగిన ఒక కార్యక్రమంలో జర్నలిజం రంగంలో ఆయన 46యేళ్ళ విశేష ప్రతిభను గుర్తించి ఈ అవార్డును కొమ్మినేని కి ఉత్తర అమెరికా తెలుగు సమితి ( నాటా) ప్రదానం చేసింది. ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) ఆధ్వర్యంలో ఏటా జరిగే తెలుగు ప్రజల ఉత్సవాలను ఊ ఏడాది (2023) అమెరికా లోని డల్లాస్ లోని "డల్లాస్ కన్వెన్షన్ సెంటర్"లో జూన్ 30 నుంచి జులై 2 వరకు నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. 1956 లో కృష్ణా జిల్లా గన్నవరం లో జన్మించిన కొమ్మినేని శ్రీనివాస రావు ఎం.కామ్ వరకు చదువుకున్నారు. 1978 లో ఈనాడు దిన పత్రికతో జర్నలిజం రంగంలో ప్రవేశించారు. "కె.ఎస్.ఆర్.లైవ్ షో"పేరుతో ఎన్.టి.వి, సాక్షి టీవీ ల్లో 14 సంవత్సరాల పాటు 'లైవ్ షో' ను నిర్వహించడం వారి ప్రత్యేకత , సాక్షి టీవీ లో రెండేళ్ల పాటు ఒక్క రోజు కూడా విరామం లేకుండా 'లైవ్ షో' ను నిర్వహించడం గొప్ప విషయం గా చెప్పుకోవచ్చు. ఈనాడు, ఆంధ్ర జ్యోతి, సాక్షి, ఆంధ్ర ప్రభ, సూర్య, గ్రేట్ ఆంధ్ర దిన పత్రికల్లో వేల సంఖ్యలో సామాజిక, రాజకీయ అంశాలపై వ్యాసాలు ప్రచురించ బడ్డాయి. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం సి.రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ (కాబినెట్ మంత్రి ర్యాంక్) గా నవంబర్ 10, 2022 న నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు.

## ఇంటర్ అడ్మీషన్ల గడువు 25 వరకు పెంపు: డీఐఈఓ శ్రీధర్ సుమన్




ఆసిఫాబాద్ జిల్లా జులై 1 (ప్రజాపాలన,ప్రతినిధి) :ఇంటర్మీడియట్ రెగ్యులర్ ప్రథమ సంవత్సరం అడ్మీషన్ల గడువు జులై 25 వరకు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు సెక్రటరీ ఆదేశాల మేరకు కళాశాలల్లో సకాలంలో అడ్మీషన్ల ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ, 32 ప్రభుత్వ రంగ మరియు 5 ప్రైవేటు జూనియర్ కళాశాలలు గుర్తింపు పొందినవని,అన్ని కళాశాలలు బోర్డు నిబంధనల మేరకు అడ్మీషన్లు నిర్వహించాలని తెలిపారు. రెగ్యులర్ అడ్మీషన్లకు టీ.సీ తప్పనిసరని స్పష్టం చేసారు. ఆన్ లైన్ లో అడ్మీషన్ నమోదు చేసుకున్న విద్యార్థుల ఫోటో, సంతకాలు, అన్ని వివరాలు సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రథమ సం.లో అడ్మీషన్ పొందిన వారకి సైతం తరగతులు నిర్వహించాలని సూచించారు. కళాశాలలు ఇంర్ బోర్డు నిబంధనలు తప్పక పాటించాలని ఆదేశించారు.

## జమలారెడ్డికి నివాళులర్పించిన డాక్టర్ మట్టా దయానంద్..



తల్లాడ, జులై 1 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వజ్రాల జమలారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమలారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి), వడ్డే రామారావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, చింతల నరేష్ తదితరులు ఉన్నారు.లి

## ఖమ్మం జిల్లా టీఎన్జీవోఎస్ కార్యదర్శి సాగర్



మధిర1 జూలై ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడుఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ కార్యదర్శి సాగర్ పలు కార్యక్రమాలు హాజరై సందర్భంగా మధిర టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శి ల ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నూతన హౌసింగ్ సొసైటీ సంఘ కార్యక్రమాల గురించి సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సభ్యుల సందేహాలకు సమాధానం తెలిపినారుఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లారెడ్డి, లక్ష్మణరావు, చంద్రన్న గౌడ్, ప్రసాద్, అశోక్, మనోహర, మార్గరేట్, రజిత, శైలజ, మోక్షరాణి తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయాలి..

**తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపు..**



తల్లాడ, జులై 1 (ప్రజాపాలన న్యూస్): జులై 2వ తేదీన ఖమ్మం లో జరిగే తెలంగాణ జనగర్జన సభను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కలను నెరవేర్చిన సోనియా గాంధీ తనయుడు రాహుల్ గాంధీ హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చినందుకుగాను కృతజ్ఞతగా ప్రజలు భారీగా తరలిరావాలన్నారు. తల్లాడ మండలం నుంచి సుమారు 10వేలకు పైగా ప్రజలను తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఉమ్మడి జిల్లా నుంచి కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నేడే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు ఖమ్మంజనగర్జన బహిరంగ సభను విజయవంతం చేద్దాం: కాంగ్రెస్ పార్టీ



మధిర రూరల్ జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ఖమ్మం జన గర్జన బహిరంగ సభను విజయవంతం చేద్దాం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జనగర్జన బహిరంగ సభ మధిర నియోజకవర్గ ఇన్చార్జి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ డి సి సి అధ్యక్షులు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1300 కిలోమీటర్లు, 107 రోజులు పూర్తి అయిన సందర్భంగా నేడు ఖమ్మం పట్టణంలో ఎస్. ఆర్ గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ లిజనగర్జనను లి విజయవంతం చెయ్యాలి అని అన్నారు, మధిర నియోజకవర్గం నుండి 50,000 మందితో జనసమికరణ జరిగింది అని ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీటీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపాల్గొంటున్నారు పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న మల్లు భట్టి విక్రమార్కకి రాహుల్ గాంధీ చేత భారీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ జన గర్జన సభలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి అనుచరగణం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారు.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముందు ముందు టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నుంచి భారీ చేరికలు ఉంటాయని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని పోడు భూములకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తామని అన్నారుఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తాఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమి రెడ్డి సుధాకర్ రెడ్డిలి మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదార బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్,బండారు నరసింహారావులిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు లిచిలివేరు బుచ్చి రామయ్యలి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లిబనవత్ వెంకటరమణ నాయక్లి మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు లిమాగంప్రసాద్ కోట నాగరాజు మోదుగు బాబు మైలవరం చక్రిలి మరియు వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడే ఖమ్మం లో జరిగే పొంగులేటి శ్రీనన్న తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయండి: డా.కోట రాంబాబు



మధిర రూరల్ జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు నేడు ఖమ్మం లోని ఎస్సార్ గార్డెన్స్ పక్కన జరిగే జన గర్జన సభను విజయవంతం చేయండి అని నియోజకవర్గ ఇన్చార్జి డా. కోట రాంబాబు పిలుపునిచ్చారు. బిఆరెస్ పార్టీ నుండి బయటకి వచ్చి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తన అనుచరులతో కలిసి నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న క్రమంలో అధికార పార్టీ వారు ఆ సభను జరుగకుండా ఎన్నో ఆటంకాలు చేస్తున్నారు అని, వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజాదరణ కలిగిన నాయకుడు శ్రీనన్న మీటింగ్ కు ప్రజలు ఎలా అయిన వస్తారు అని అన్నారు నియోజకవర్గం నుండి కూడా శ్రీనన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జన గర్జన సభను విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనన్న మధిర టౌన్ మరియు రూరల్ నాయకులు పాల్గొన్నారు.

## ఎవనికి చెప్పుకుంటావో చెప్పుకపో అంటున్న సర్పంచ్ జాంగిర్

**మహిళ అని చూడకుండా బెదిరింపు మాటలు**

**మా వాకిలిజాగా మా ఇద్దరికీ చెరి సమానంగా కావాలి బాధితుడు మంగలి వెంకటేష్**


**నేను ఎవరిని తిట్టలేదు తిట్టే అవసరం నాకు లేదన్న సర్పంచ్**



చేవెళ్ల, జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామంలో మా గ్రామ సర్పంచ్ మహమ్మద్ జాంగిర్ మా అన్నదమ్ముల మధ్య కొట్లాటలు పెడుతుండంటూ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగలి వెంకటేష్ మాస్టర్ కి టీవీ ప్రజా పాలన రిపోర్టర్ తో మాట్లాడుతూ... మా తండ్రి ఆస్తిలో మా అన్నదమ్ములకు కావలసిన సమాన వాటా లో మా వదిన పేరు మీద 58 జీవో ప్రకారం 78 గజాలలో నిర్మించుకోవలసిన ఇంటి నిర్మాణాన్ని మాకు వాకిలి జాగా లేకుండా మా మూతకు ఎదురుంగా ఇంటి నిర్మాణపు పనులు ప్రారంభించాడు.ఇదే విషయంపై గ్రామ పెద్దలకు కాంగ్రెస్ లో గెలిచి బిఆర్ఎస్ లోకి మారిన సర్పంచ్ దృష్టికి తీసుకెళ్తే మీ అన్న ఆ నిర్మాణం అక్కడే చేపడుతాడు నీవు ఏం చేసుకుంటావో చేసుకో ఎవనికి చెప్పుకుంటావో చెప్పుకో అని కోపంగా సమాధానం ఇచ్చాడు.ఇదే విషయంపై మా భార్య అతనికి ఫోన్ కాల్ చేసి మాట్లాడితే నువ్వు ఎన్నడైనా వాకిలి ఊడ్చావా అసలు ఈ ఇంటి దగ్గర నువ్వు ఏం చేశావు అని బెదిరింపుగా సమాధానం ఇచ్చాడు.గ్రామంలో ఉన్న మిగతా పెద్దలు కూడా సర్పంచ్ చెప్పినట్టుగానే విని నాకు అన్యాయం చేస్తుండని,గ్రామ సెక్రెటరీ రాజశేఖర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వడంలేదని స్థానికంగా ఉన్న అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని,బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేసిన నాకే ఇంత అన్యాయం జరుగుతుందంటే గ్రామంలో ఏం తెలియని అమాయక ప్రజలు ఎంత మోస పోతుంద్రో అర్థం చేసుకోవచ్చుని మీ ద్వారానైనా మాకు న్యాయం జరగాలని ఆవేదన వ్యక్తంచేశారు.ఇదే విషయంపై సర్పంచ్ తో మాట్లాడితే... గ్రామ పెద్దల సమక్షంలో అనేకసార్లు ఆ అన్నదమ్ములు ఒక ధరకు ఒప్పందం కుదుర్చుకున్నారని,అందుకే అక్కడ ఇంటి నిర్మాణపు పనులు చేసుకోవడం జరుగుతుందని నేను ఎవరిని తిట్టలేదు తిట్టే అవసరం నాకు లేదు అంటూ సర్పంచ్ వారి వివరణగా తెలిపారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ కల్పించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రహమాన్**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 1 (ప్రజాపాలన,ప్రతినిధి): జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల్లో వంద శాతం రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ రావు ను కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రహమాన్ మాట్లాడుతూ గతంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో వంద శాతం రాయితీ కల్పించడం జరిగిందని ఈ విద్యా సంవత్సరానికి కూడా రాయితీ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో రెండో విడత అక్రిడేషన్లు పెండింగ్ ఉన్నాయని ఇప్పటికే ఆలస్యం అయ్యిందని దీంతో జర్నలిస్టులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రెండో విడత అక్రిడేషన్లు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి15 రోజుల్లో పెండింగ్ ఉన్న అక్రిడేషన్ కార్డు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు అడప సతీష్, దేవునురి రమేష్, వారణాసి శ్రీనివాస్, సురేష్ చారి, మీలిన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న..: వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాస్



మధిర జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని మన తెలంగాణ ఆర్ సి ఇంచార్జ్, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు అన్నారు. శనివారం వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. నాళ్ల శ్రీనివాసరావు పెళ్లిరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ప్రతి శనివారం వర్తక సంఘం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆడంబరాలకు మితిమీరి ఖర్చులు చేయకుండా పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు భక్తులు పాల్గొన్నారు

## గ్రూప్ 4 పరీక్ష అభ్యర్థులకు విశ్వశాంతి యూత్ అసోసియేషన్ ఎంప్లాయిస్ కాలనీ వారి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




మధిర రూరల్ జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు గ్రూప్ 4పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధిర డిగ్రీ కాలేజ్ సెంటర్ లో విశ్వశాంతి యూత్ అసోసియేషన్ ఎంప్లాయిస్ కాలనీ వారి ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీ లక్ష్మి రమేష్ ఆయుష్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రాంబాబు కందుల పవన్ మంద ఆనంద్ సాయి రావిరాల శశి కుమార్ యుగంధర్ మరియు విశ్వశాంతి యూత్ అసోసియేషన్స్ సభ్యులు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల జ్యోతి రామకృష్ణ ఆర్కె సుదర్శన్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన ప్రజల అవగాహన కలిగి ఉండాలి: ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్



మధిర రూరల్ జులై 1 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఐపీఎస్ అవినాష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బ్యాంకుకు సంబంధించిన ఓటిపి మరియు ఇతర సమాచారాన్ని తెలియని వ్యక్తికి వద్దని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటారని వారు తెలియజేశారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల యువత మద్యానికి బానిసఅవుతున్నారని ఇటువంటి బెల్ట్ షాపులను గ్రామంలో మూసుకోవాలని వారు తెలియజేశారు. ఒక్కరు సివిల్ రైట్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్తులు , ఆర్ ఐ వన్ జయ కృష్ణ, ఎంపీడీవో సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం జులై 1 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామం లో చిన్న తిరుపతి గా పిలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం నాడు గోవింద నామ స్వామి తో అధిక సంఖ్యలో శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించి అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తెలంగాణ లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతి భావిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి భక్తుడు అనుకున్న కోరికలు ఇస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మన ప్రాంతంలో స్వామివారి ఉండటం మన అదృష్టంగా భావిస్తూ ప్రతి ఒక్కరు ఈ దేవాలయమును స్వామిని దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడైన కాగలరు ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

# సినిమా స్పాట్


## మరో 111 రోజుల్లో "టైగర్ నాగేశ్వరరావు" హంట్.!




మాస్ మహారాజ రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా చిత్రం "టైగర్ నాగేశ్వరరావు" కోసం తెలిసిందే. మరి కొత్త దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం భారీ హంగులతో అత్యున్నత నిర్మాణ విలువలతో అయితే తెరకెక్కుతుంది. ఇప్పటికే సాలిడ్ హైప్ ని క్రియేట్ చేసిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ కే మేకర్స్ సాలిడ్ ప్లానింగ్స్ చేసారు. ఇక ఈ సినిమాపై ఇప్పుడు రిలీజ్ కి సంబంధించి మళ్ళీ క్లారిటీ ఇచ్చారు.మా టైగర్ నాగేశ్వరరావు హంట్ కి అదే రిలీజ్ కి ఇంకా 111 రోజులు మాత్రమే మిగిలి ఉంది అని కన్ఫర్మ్ చేశారు. ఈ అక్టోబర్ 20న ఈ చిత్రం గ్రాండ్ గా రిలీజ్ కాబోతుండగా అప్పటికి కౌంట్ డౌన్ ని అయితే నేటి నుంచి స్టార్ట్ చేశారు. ఇక ఈ చిత్రంలో నపూర్ సనన్ హీరోయిన్ గా నటిస్తుండగా రేణు దేశాయ్ ఓ కీలక పాత్ర చేస్తున్నారు. అలాగే జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## షారుఖ్ "జవాన్" ఆడియోకి రికార్డ్ ధర.!

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "పఠాన్" తో ఒక్క తాను మాత్రమే కాకుండా మొత్తం బాలీవుడ్ ఇండస్ట్రీనే సెన్సేషనల్ కం బ్యాక్ ని అయితే ఇచ్చింది. ఇక దీనితో నెక్స్ట్ షారుఖ్ ఇతర చిత్రాలపై భారీ హైప్ ని నెలకొల్పుకోగా ఇప్పుడు షారుఖ్ హీరోగా నటిస్తున్న నెక్స్ట్ ప్రాజెక్ట్ "జవాన్" పై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ చిత్రంని దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తుండగా ఇది పఠాన్ కన్నా పెద్ద హిట్ అవ్వొచ్చనే బజ్ ఉంది.ఇక ఈ సినిమా ఆడియోకి అయితే భారీ పలికినట్టుగా తెలుస్తుంది. మరి ఈ చిత్రానికి ప్రముఖ ఆడియో లేబుల్ అలాగే నిర్మాణ సంస్థ అయినటువంటి టి సిరీస్ వారు 36 కోట్లకి దక్కించుకున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఇది బాలీవుడ్ లోనే కాకుండా ఇండియన్ సినిమా దగ్గర కూడా ఓ సినిమా ఆడియోకి భారీ ధర అన్నట్టుగా తెలుస్తుంది. మొత్తానికి అయితే షారుఖ్ ఖాన్ కం బ్యాక్ బ్లాస్టింగ్ లెవెల్లో ఉందని చెప్పాలి.




## పెదకాపు.. మొదటి అస్త్రం సిద్ధం చేసిన శ్రీకాంత్ అడ్డాల




టాలీవుడ్ లో కుటుంబ కథా చిత్రాలు అనగానే టక్కున గుర్తొచ్చే పేరు దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల. అయితే కుటుంబం మొత్తం కూర్చొని చూడగలిగే సినిమాలు తెరకెక్కించి మెప్పించిన శ్రీకాంత్.. కొంతకాలం క్రితం తన పంథా మార్చుకున్న సంగతి తెలిసిందే. నారప్ప లాంటి ఊర మాస్ యాక్షన్ సినిమా ను తెరకెక్కించి సూపర్ హిట్ అందుకున్నారు. తమిళ హిట్ చిత్రం అసురన్ ను టాలీవుడ్ నేటివిటీకి తగ్గట్టు రీమేక్ చేసి.. వెంకీమామ ను ఊర మాస్ హీరో గా చూపించడంతో పాటు మంచి మార్కులే కొట్టేశారు.ఇక ఈ సినిమా తరువాత శ్రీకాంత్ నుంచి వస్తున్న మరో కొత్త చిత్రం 'పెద్ద కాపు'. అలాగే అఖండ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మిర్యాల రవీందర్ రెడ్డి తన ద్వారక క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రమిది. టైటిల్ తోనే సినిమా పై మంచి సినీ ప్రియుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా తో రవీందర్ రెడ్డి మేనల్లుడు విరాట్ కర్ణ హీరో గా పరిచయం అవ్వబోతున్నారు. దీంతో ఈ చిత్రం పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలే ఈ చిత్రం ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. అందులో విరాట్.. హీరో మెటీరియల్ లానే ఆకట్టుకునేలా కనిపిస్తున్నాడు.తాజాగా ఈ సినిమా టీజర్ డేట్ ను ప్రకటించింది మూవీ టీమ్. రేపు జులై 2 మధ్యాహ్నం 12.49కి రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది. కామన్ మ్యాన్ పోరాటం చూడటానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్య రాసుకొచ్చింది. అలాగే కొత్త పోస్టర్ ను రిలీజ్ చేసింది. చుట్టూ ప్రజలు హీరో కి జై కొడుతున్నట్లు చూపించింది.ఇకపోతే ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్ ను చూస్తుంటే.. పల్లెటూరు లోని ఓ వర్గాని కి హీరో నాయకుడి గా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దకాపు 1 టైటిల్ కి.. ఓ సామాన్యుడు సంతకం అనే క్యాప్షన్ మరింత బలాన్ని చేకూర్చిందనే చెప్పాలి. ఆధిపత్యం కోసం కులాల కోసం కొట్టుకొనే ప్రజలు.. వారి పై ఆధిపత్యం చెలాయిస్తున్న రాజకీయ నాయకులు.. మళ్లీ వారి వల్ల బలి అయ్యే ప్రజలు అనే కథాంశం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా రస్టిక్? గా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ టైటిల్ ఇంటెన్స్గా కనిపించింది. ఇంకా ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీత దర్శకుడి గా వ్యవహిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్గా చోటా కే నాయుడు పనిచేస్తుండగా.. ఎడిటర్ గా మార్తాండ్ కే వెంకటేశ్ వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దాదాపు తుది దశకు చేరుకుంది.

## పవన్ తో ఛాన్స్ కొట్టేసిన 'స్పై' పాప

పవన్ కళ్యాణ్ సుజిత్ దర్శకత్వంలో చేస్తున్న OG సినిమా పై రోజురోజు కు అంచనాలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. మాఫియా బ్యాక్ డ్రాప్ లో తెరపైకి రాబోతున్న ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ నెవెర్ బిఫోర్ అనేలా సర్ ప్రైజ్ చేయబోతున్నట్లు ఇదివరకే కొన్ని అప్డేట్ ద్వారా అర్ధమయ్యింది. ఇక పవన్ కూడా దర్శకుడిని బాగానే నమ్ముతున్నాడు.పూర్తిస్థాయి లో అతనికి డేట్స్ ఇవ్వడమే కాకుండా ప్రాజెక్టు విషయం లో కూడా పవన్ ఎలాంటి కండిషన్స్ పెట్టకుండా నిర్ణయాలన్ని తనకే వదిలేసినట్లుగా తెలుస్తోంది. నిర్మాత DVV దానయ్య కూడా సుజిత్ పై నమ్మకంతో అతనికి పూర్తిస్థాయి లో ఫ్రీడమ్ ఇచ్చినట్లుగా అనిపిస్తోంది. ఇక సుజిత్ కూడా క్యాస్టింగ్ విషయం లో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు.ఇప్పటికే బాలీవుడ్ నుంచి ఇమ్రాన్ హష్మీని ఒక పవర్ఫుల్ పాత్ర కోసం తీసుకున్నారు. ఇక అమితాబచ్చన్ కూడా ఒక కీలకమైన పాత్ర లో కనిపించే అవకాశం ఉన్నట్లుగా టాక్ అయితే వినిపిస్తోంది. హీరోయిన్ విషయం లో సుజిత్ ఊహించని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల స్పై సినిమా తో ఆకట్టుకున్న ఐశ్వర్య మీనన్ ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడి గా కనిపించే అవకాశం ఉందట.అప్పుడెప్పుడో 2012లో లవ్ స్టోరీ సినిమా లో కనిపించిన ఐశ్వర్య మళ్లీ ఇన్నాళ్ల కు స్పై సినిమా ద్వారా తెలుగు లో దర్శనమిచ్చింది. ఇక ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమా లో ఛాన్స్ రాబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా గనక నిజంగా ఈ బ్యూటీకి దక్కితే మాత్రం తెలుగు ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ బిజీ అవడం పక్కా అని చెప్పవచ్చు.నిఖిల్ తో చేసిన స్పై సినిమా గతవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా అనుకున్నంత స్థాయి లో ఏమీ ఆకట్టుకోలేదు. ఇక అందులో హీరోయిన్



పాత్ర కూడా అంతగా క్లిక్ కాలేదు. అయినప్పటికీ ఇప్పుడు OG సినిమా లో ఒక ఛాన్స్ అందుకోబోతున్నట్లు తెలుస్తోంది. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే అధికారికంగా క్లారిటీ వచ్చేవరకు ఆగాల్సిందే. ఇక ఓజి సినిమాను ఈ ఏడాది డిసెంబర్లోనే విడుదల చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు.


## ఆ సమస్య నన్ను తీవ్రంగా వేధించింది



హీరోలు మరియు హీరోయిన్స్ తమ స్టార్ డమ్ ను డబ్బును ఎంజాయ్ చేస్తారు అని అంతా అనుకుంటూ ఉంటారు. అయితే వారికి ఉండే సమస్యలు వారికి ఉంటాయి... వారు కూడా తీవ్రమైన డిప్రెషన్ ను ఎదుర్కొంటారు. ఎంతో మంది స్టార్ కిడ్స్ మొదలుకు ని సీనియర్ స్టార్స్ వరకు కూడా డిప్రెషన్ ను ఎదుర్కొన్న సందర్భాలు చాలానే ఉన్నాయి.ఒకానొక సమయం లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా కూడా డిప్రెషన్ ను ఎదుర్కొన్నట్లుగా పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చిన విషయం తెల్సిందే. తాజాగా ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ చందమామ... సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తాను కూడా డిప్రెషన్ కి గురి అయినట్లుగా పేర్కొంది.చాలా మంది తల్లి అయిన తర్వాత ఏదో ఒక కారణం తో డిప్రెషన్ కి గురి అవుతూ ఉంటారు. ఆ సమయం లో కుటుంబ సభ్యులు వారికి అండగా నిలబడి వారిని మునుపటి మార్గం లోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించాల్సి ఉంటుంది. కాజల్ అగర్వాల్ కూడా తాను పోస్ట్ పార్టమ్ (ప్రసవానంతర) డిప్రెషన్ ను ఎదుర్కొన్నట్లుగా పేర్కొంది.ఆ సమయం నాకు అత్యంత భారంగా గడిచింది. అప్పుడే నేను ట్రైనర్ సమక్షం లో ఎక్కువ సమయం వర్కౌట్లు చేయడం మొదలు పెట్టాను. అంతే కాకుండా ఇష్టమైన వారితో.. కుటుంబ సభ్యుల తో ఎక్కువ సమయం గడిపేందుకు ప్రయత్నించే దాన్ని. నేను పోస్ట్ పార్టమ్ డిప్రెషన్ తో బాధపడుతున్న సమయం లో నా భర్త గౌతమ్ చాలా మద్దతుగా నిలిచారు. ఆ సమయం లో నా వల్ల ఆయన కూడా చాలా క్లిష్టమైన సమయాన్ని ఎదుర్కొన్నాడు అంటూ కాజల్ అగర్వాల్ చెప్పుకొచ్చింది. ఇక హీరోయిన్ గా కాజల్ అగర్వాల్ రీ ఎంట్రీ ఇచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. బాలయ్య తో కాజల్ ఒక సినిమాను చేస్తోంది. అంతే కాకుండా మరి కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

## గుంటూరు కారం" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రమే "గుంటూరు కారం". మరి రీసెంట్ గానే మేకర్స్ ఓ కొత్త షెడ్యూల్ ని స్టార్ట్ చేయగా దానిని అనుకున్న సమయం కన్నా ముందే ఫినిష్ చేసేసారట. అలాగే ఇక ఈరోజు నుంచి మరో కొత్త లొకేషన్ లో మిగతా షూట్ ని ఆరంభించనుండగా ఈ షూట్ కూడా గాప్ లేకుండా దాదాపు ఈ 20 రోజులు కొనసాగనున్నట్టుగా తెలుస్తోంది. మొత్తానికి అయితే ఈసారి మాత్రం మేకర్స్ పక్కా ప్లాన్ ప్రకారం దూసుకెళ్తున్నారు అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే హారిక హాసిని ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989